# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం | 03 జనవరి 2024 | పేజీలు 12


### సమ్మె విరమించకుంటే

## శాఖ పరమైన చర్యలు తప్పవు

### కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

అంగన్వాడి కార్యకర్తల సమ్మె వల్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకొని, అంగన్వాడి కార్యకర్తలు సమ్మె విరమించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గత 20 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె వలన పలువురు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని గమనించి సమ్మె విరమిచ్చుకో వాలని కలెక్టర్ కోరారు. అంగన్వాడి కార్యకర్తలు సమ్మె విరమింప చేయ్యని ఎడల ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఉద్యోగ బాధ్యతలను విస్మరించి విధులకు హాజరు కావడం లేదని, మీ న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించడానికి కృత నిశ్చయంతో ఉందని, అంగన్వాడీ కార్యకర్తల విషయాన్ని గమనించి సమ్మె విరమించుకోవాలని సూచించారు.





### కార్మికుల డిమాండ్లను బేషరతుగా

## మంజూరు చేయాలి

**తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి డిమాండ్**

**మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలిపిన మున్సిపల్ చైర్మన్**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

కార్మికుల డిమాండ్లను బేషరతుగా ప్రభుత్వం మంజూరు చేయాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరసనకు తన సంఘీభావాన్ని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు చేసిన కృషి ఎనలేనిదని తెలియజేశారు. వారి కృషి ఫలితంగానే తనకు ఆ గౌరవం దక్కిందని తెలియజేశారు. పట్టణాన్ని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు వారు చేసిన కష్టం తనకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపును తెచ్చిపెట్టిందన్నారు.

మిగతా 02 ››

### రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం

## అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**



రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 6వ తేదీన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. సభా స్థలి, కుర్చీలు, బ్యారికేడ్ ల ఏర్పాటు చేయాలని, పటిష్ట బందోబస్తును ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా గవర్నర్ పర్యటన జరిగేలా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం సంబంధించి పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డీపీఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వ రమ్మ, డిఆర్డిఏ మరియు హౌసింగ్ పీడీ నరసింహా రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఎల్డిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, డిటిసి వీర్రాజు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్ల నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### జగనన్నా.. మా సహనం పరీక్షిస్తే

## ఇలాగే ఉంటాది మరి

**- ఆదర్శ మునిసిపాలిటీకి చెత్తకుప్పల, జంతు కళేబరాలతో దర్శనం**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె మంగళవారంతో 8వ రోజుకు చేరుకుంది. పాదయాత్ర చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ అధికారంలోకి వచ్చిన అనంతరం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తానని పలు డిమాండ్లు నెరవేరుస్తానని తెలిపారు. గతంలో మాట ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన మాట మరియు వారి డిమాండ్లు నెరవేర్చకపోవడంతో పారిశుధ్య కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేశారు. నాడు కరోనా సమయంలో పారిశుధ్య

మిగతా 02 ››



## యాడికిలో భూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం 8వ విడత భూ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్వహించారు భూ పంపిణీ కార్యక్రమం గురించి తహశీల్దార్ రాజకుమార్ చదివి వినిపించారు. మొత్తం 32 మందికి 42 ఎకరాలు భూ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు అందజేశారు. అనంతరం పెద్దారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదల కోసం ఉందంటూ ఈ భూ పంపిణీ కార్యక్రమం నిరుపేదలైన రైతుల సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బాల రమేష్ బాబు పంచకట్టు వెంకటరామిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ భూ పంపిణీ కార్యక్రమంలో యాడికిలోని కొందరు నాయకులు హాజరు కాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. వారు ఇక్కడ అక్కడ

మిగతా 3లో

### మూడు నెలల్లో

## వైసిపి ఖాళీ అవుతుంది..

**సొంత పార్టీ నేతలే ఈ ప్రభుత్వంపై విసిగిపోయారు..**

**అందుకే అంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు..**

**రామగిరి మండలంలో పలువురు వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక..**

రామగిరి మేజర్ న్యూస్:



మరో మూడు నెలల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. మంగళవారం రామగిరి మండలం ఏంసిపల్లి పంచాయతీకి చెందిన పలువురు కీలక వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి ఆధ్వర్యంలో వీరు పార్టీలోకి రాగా మాజీ మంత్రి పరిటాల సునీత వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో గరిమేకలపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కురుబ మారుతి ప్రసాద్, లింగమయ్య, రమేష్ గలగల నరసింహులు, కుమార్, కురుబ బాబు, మాల శంకర్, మాలగోపాల్, గొల్ల శివకుమార్, ఎంసీ పల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బోయ రామాంజనేయులు, ఎం నారాయణ మాజీ, ముత్యాలప్ప, పెద్ద నరసింహులు, గురు ప్రసాద్ ,చిన్న నరసింహులు వారి అనుచరులు పార్టీలోకి చేరారు.

మిగతా 02 ››

## ఎన్ఎస్పిలో విద్యార్థుల రిజిస్ట్రేషన్ వివరాల నమోదుకు గడువు పొడిగింపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ 2022బి23 విద్యా సంవత్సరంకు ఎంపిక కోసం 2023 ఫిబ్రవరి 5 జరిగిన అర్హత పరీక్షలో ఎంపికైన విద్యార్థుల రిజిస్ట్రేషన్ వివరాల నమోదుకు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (ఎన్ఎస్పి) లో వివరాల నమోదుకు ఈనెల 5 వరకు గడువు పొడిగిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ గోవిందు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని విద్యార్థులు సంబంధిత స్కూల్ మోడల్ ఆఫీసర్ లాగిన్ ద్వారా ధ్రువీకరించుకోవాలని తెలిపారు. పోర్టల్ అప్లికేషన్, వివరాలు ధ్రువీకరించిన పత్రాలను నగరంలోని కమల నగర్ లో ఉన్న పాత డీఈఓ కార్యాలయం లోని జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ లో వివరాల నమోదు గడువు 5 తేదీ తర్వాత ఎట్టి పరిస్థితులలోనూ పొడిగించరని తెలిపారు. రిజిస్ట్రేషన్ కాకపోతే స్కాలర్షిప్ మంజూరు కాదని తెలిపారు. నవంబర్ 2015, ఫిబ్రవరి 2021, మార్చి 2022 సంవత్సరంలలో ఎంపిక కాబడిన ప్రభుత్వ, ఎడిట్ పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని, లేనిపక్షంలో స్కాలర్షిప్ మంజూరు కాదని తెలిపారు. ఎన్ఎస్పి పోర్టల్లో వివరాలు నమోదు, రెన్యువల్ ప్రక్రియ పూర్తిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని డిఇఓ, పరీక్షల విభాగం కమిషనర్ తెలిపారు.

### బోయ కుళ్లాయప్ప కుటుంబానికి అండగా ఉంటాం : ఆలూరు సాంబశివారెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకుడు బోయ కుళ్లాయప్ప(48) కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిం దే. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి పరామర్శించి ఆర్థిక భరోసా కల్పించారు. వైఎస్సార్సీపీ తమ కార్యకర్తల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకులు, సర్పంచు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు

### కళ్యాణదుర్గంలో అంగన్వాడీల భిక్షాటన



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు మా ఉద్యమం ఆగదని రాష్ట్రవ్యాప్తంగా 22 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ రోడ్డున పడ్డ అంగన్వాడి అక్కాచెల్లెమ్మల గోడు ప్రభుత్వానికి పట్టదా అని అంగన్వాడీలు ఆవోతున్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమం మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా అంగన్వాడీలు మంగళవారం పట్టణ పురవీధుల గుండా దుకాణాల్లో భిక్షాటన చేస్తూ పలువురు వ్యాపారస్తుల వద్ద తమ గోడును తెలియజేస్తూ భిక్షాటన చేస్తూ అయినా అడుక్కుతిని అయినా తమ ఉద్యమాన్ని కొనసాగించి తమ సమస్యలు డిమాండ్లను నెరవేర్చుకుంటామని ఈ సందర్భంగా అంగన్వాడీలు లబోదిబోమంటూ విన్ను తరితుల్లో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఇన్ని రోజులుగా ఆడపడుచులు అష్ట కష్టాలు పడి తమ డిమాండ్ల సాధనకై పోరాడుతుంటే అంగన్వాడీలు ధర్నా విరమింప చేసి వెంటనే విధుల్లోకి చేరాలని సంకేతాలిస్తూ విధుల్లోకి చేరకపోతే ఉద్యోగరీత్యా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అంగన్వాడీలను ఉద్యమ కార్యాచరణను భయాందోళనకు గురి చేసే విధంగా హెచ్చరికతో భయపెట్టడం భావ్యం కాదని మేము కొంతమ్మ కోరికలు కోరడం లేదని తమ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఉండే విధంగానే తమ ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతున్నామని ఈ సందర్భంగా అంగన్వాడీలు పేర్కొంటున్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాతక్క, లక్ష్మి, పద్మావతి, భారతి, జయ శ్రీ, వరలక్ష్మి, నాగమణి, ప్రమీలమ్మ, విమలమ్మ, వన్నూరమ్మ, రేణుకమ్మ, అనిత, శారద, విజయలక్ష్మి, తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

### రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం కత్తిరిమల గ్రామానికి చెందిన ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డి జన్మదిన సందర్భంగా 50మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మంగళవారం చెన్నకేశవరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. కత్తిరిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నాపై ఉన్న అభిమానానికి రక్తదాన శిబిరానికి వచ్చినటువంటి కార్యకర్తలు మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా చెన్నకేశవరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, పుల్లయ్య, నరసింహ, చుక్కల సూరి తదితరులు పాల్గొన్నారు.

## జేఏసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం జేఏసీ (ఏఐటియుసి, వైఎస్సార్ టియు, టిఎన్టియుసి ప్రవేట్ కార్మిక సంఘాలు) ఆధ్వర్యంలో జనవరి 3వ తేది నుండి నిరవధిక సమ్మెకు పోవడం జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర మునిసిపల్ అధికారులు, మున్సిపల్ సెక్షన్ హెడ్ల కు ప్రవేట్ సిబ్బందిని పంపి పని జరుగుతట్లుగా చూడ్డానికి అధికారులు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మధ్య ఒక దినపత్రికల్లో కూడా ఒక ట్రాక్టర్ నెల వారి డబ్బులు ఇచ్చి వాహనాలు ద్వారానే చెత్తను తరలించాలని వార్త వచ్చింది. అందుకు ముందుగా జెఏసి గ్రహించి సెక్షన్ హెడ్లకు వినతి పత్రాలను గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. మరియు ప్రధాన ద్వారం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ట్రేడ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు కొండయ్య, నరసయ్య లు మాట్లాడుతూ ఎక్కడైనా కార్మిక సమస్య వస్తే చర్చలకు పిలిచి వారితో పరిష్కరించే పద్ధతుల్లో చర్చలు జరపాలని, చర్చలు మాని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ వారి విభజించు, పాలించు అనే పద్ధతుల్లో పరిపాలన నడుపుతుందన్నారు. ఉద్యోగస్తుల ద్వారా పారిశుద్ధ కార్మికులు పట్టణ ప్రజల మలమూత్రాలు శుభ్రపరిచే పనిని కొత్తవారిని పెట్టుకొని పని చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది మానుకోవాలి లేని పక్షాన మున్సిపల్ ఉద్యోగస్తులపై కూడా పారిశుద్ధ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామంజినమ్మ, లీలావతి, నాగరాజు, చిన్న, వాసు, రమేష్, పెద్ద పెంచాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### మూడు నెలల్లో వైసిపి ఖాళీ అవుతుంది..

మొదటి పేజీ తరువాయి

వైసీపీ ప్రభుత్వ విధానాలతో విసిగిపోయి స్థానికంగా ఉన్న నాయకులు అరాచకాలు నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై కేవలం ప్రజల్లోనే కాకుండా వారి సొంత పార్టీలో కూడా వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. ముఖ్యంగా రామగిరి మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు అన్నారు. రాప్తాడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే సోదరుల చర్యలతో విసిగిపోయి చాలామంది తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. మరో నెల రోజుల్లో చేరికలు ఎక్కువగా ఉంటాయని ఆమె తెలిపారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి చేసుకోవడం లక్ష్యంగా పనిచేయాలని ఆమె సూచించారు. మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత వారికి సూచించారు.

### నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎపిపి హేమలత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు కోర్టు నందు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎపిపి హేమలత చేత గుంతకల్లు కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని న్యాయవాదులు కేక్ కటింగ్ చేయించి, బొకే ఇచ్చినూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సి. గోపాల్ కృష్ణ, బార్ అసోసియేషన్ ట్రెజరర్ జె సురేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు భాస్కర్ గౌడ్, సి.వెంకటేశ్వర్లు బిఎస్. కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, ఇ దురువలి, హేమాద్రి, జయరాం, ఆరిఫ్, రాజశేఖర్, తిమ్మప్ప, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో నిరుపేదలకు మెరుగైన వైద్యం

### వెలుగొండలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండోదశ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఈఓఆర్డి చంద్రమౌళి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఆరు నెలల వ్యవధిలో ప్రభుత్వం 13,953 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మంగళవారం, పట్టణాల్లో బుధవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటిని సందర్శించి గుర్తించిన దీర్ఘకాలిక రోగులతో పాటు, గర్భిణులు, బాలింతలు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు, బాధితులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యం అందజేశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్లు సూచించిన మందులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరాంజనేయులు, డాక్టర్లు అనికేత్, కుముద, అర్జున్, హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ, ఎంపిహెచ్ఈఓ గోవిందప్ప, సూపర్వైజర్లు జి. చౌడప్ప, నాగరత్నమ్మ, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, నాగరాజు, ఏఎన్ఎం లు నాగేశ్వరి, వరలక్ష్మి, రాధిక, చంద్రకళ, నీలావతి, నాగమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు జ్యోతి, మౌనిక, దివ్యభారతి, చందన, ప్రియాంక, పవన్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నా.. మా సహనం పరీక్షిస్తే ఇలాగే ఉంటాది మరి..

మొదటి పేజీ తరువాయి



కార్మికులను దేవుళ్ళుగా భావించి నేడు వారు పలు రకాలుగా నిరసన తెలిపిన స్థానిక నాయకుల నుంచి ప్రభుత్వ వరకు స్పందన కరువైంది. అభివృద్ధి అభివృద్ధిఅని ఆరాటపడిన నాయకులు ఇప్పుడు స్పందించండి అంటున్నారు స్థానిక ప్రజలు. ఇందులో పారిశుద్ధ కార్మికుల తప్పే లేదు వారి కడుపు మంట బాధతో వారి డిమాండ్లు పరిష్కరించాలని న్యాయ పోరాటం చేస్తున్నారు. అయితే ఈ దెబ్బతో పారిశుద్ధ్య కార్మికులు జగనన్న మా సహనం పరీక్షిస్తే ఇలా ఉంటాది మరి అని నిరూపిచారు. తాడపత్రి పట్టణంలో ఆదర్శ మున్సిపాలిటీలో ఎటు చూసినా చెత్త కుప్పలు, జంతు కళేబరాలతో దర్శనమిస్తున్నాయి. స్థానిక ప్రజలు దుర్వాసనతో తల్లడిల్లి పోతున్నారు. ఇలాగే మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగితే తాడపత్రి పట్టణం మరో డంపింగ్ యార్డ్ అవుతుంది అంటున్నారు స్థానిక ప్రజలు. సమస్య ఇలా మారితే త్వరలో పలు రకాల రోగాలు ఎదురుకోక తప్పదంటున్నారు. వారి డిమాండ్లను త్వరగా పరిష్కరిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## కార్మికుల డిమాండ్లను బేషరతుగా మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి

కనీస అర్హత లేని వారిని కార్మికులుగా ఈ ప్రభుత్వం గుర్తించిందని పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు చేస్తున్న కృషి వల్లనే సాధ్యమవుతుందన్నారు. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అయ్యప్పలకు అన్నదానం చేసిన సీఐ



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అయ్యప్ప స్వామి దేవాలయం నందు మంగళవారం పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి అయ్యప్ప మాల ధరించిన కు అన్నదానం అందించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కొలుచుకునే దేవుడు ఎవరైనా ఉన్నారా అంటే ఒకే ఒక దేవుడు హరిహర పుత్రుడు అయ్యప్ప ఎందుకంటే ప్రతి ఒక్కరు నల్లబట్ట ధరించి కులం మతం తేడా లేకుండా అందరూ ఒకే చోట చేరి దేవాలయంలో పూజలు చేసుకుని రక్తసంబంధం కన్నా ఎక్కువగా ఎంత మంది శత్రువులు ఉన్నాయని ఇబ్బందులు ఉన్నా మీమంతా ఒక్కటే అనే విధంగా స్వామియే శరణమయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప కొలుచుకున్న వారికి కొండంత దేవుడు హరిహర పుత్రుడు అయ్యప్ప అని గతంలో మేము చిన్న వయసులో ఉన్నప్పుడు మాల ధరించిన వారు ఎప్పుడు కొంతమంది కోటీశ్వరుడు అయి తిరుగుతున్నారు అంటే ఒకే ఒక కారణం అయ్యప్ప స్వామి మాల ధరించడం అని చాలామంది నాకు తెలియజేశారు. ఈ దేవాలయంలో భిక్ష అన్నదానం చేసినందుకు. నాకు చాలా సంతోషంగా ఉందని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమిందార్ రామాంజనేయులు కానిస్టేబుల్స్ అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తక్షణ సహాయం అందించిన వైసీపీ నాయకులు

అనంతపురం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ బీమా పథకాన్ని అమలు చేసిన సంగతి అందరికీ తెలిసినదే. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి తలవాలకట్ట. సచివాలయం.కొండాపురం గ్రామానికి చెందిన బాల రంగన్న ఆకస్మికంగా మరణించిచారు. రంగన్న భార్యకు సులోచన కి తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫస్ట్ వార్డ్ ఇంచార్జ్ రంగనాయకుల సచివాలయ అడ్మిన్ సురేంద్ర మాట్లాడుతూ బీమా డబ్బులు కూడా త్వరలో వస్తాయి ఆ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# యాడికి భూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

అంటూ కొందరు గుసగుసలాడారు ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజకుమార్ ఇలాంటి ప్రకటనలు ఒక సాక్షి పేపర్ కి ఇవ్వడం పలువురికి విమర్శలకు దారి తీస్తుంది ఇన్ని పత్రికలు ఉండగా ఒక సాక్షి పేపర్ కే భూ పంపిణీ కార్యక్రమం చెప్పడం తహశీల్దారిపై అనుమానాలు లేక పోలేదు అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఫలానా రోజు భూ పంపిణీ కార్యక్రమ పత్రికల్లో వచ్చేలా చూడాల్సిన బాధ్యత స్థానిక తహసిల్దార్ అలాంటప్పుడు కూడా ఈ ఈ భూ పంపిణీ కూడా తాసిల్దార్ ఏమైనా నొస్కులు ఉన్నాయా అంటూ కొందరు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. అంతేకాక ఒక ఎమ్మెల్యే మండల కేంద్రంలో కార్యక్రమం భూ పంపిణీ నిర్వహించేటప్పుడు ఎందుకు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు హాజరు కాలేదని పలు విమర్శలకు దారి తీసింది. ఏది ఏమైనా భూ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. మొత్తం పైన మంగళవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి నిర్వహించిన భూ పంపిణీ కార్యక్రమం వస్తినమ్మ వైనం పుచ్చుకుంటే నమ్మ వాయినం అన్న సామెతగా మిగిలిపోయింది. అయితే ఎన్నికల సమయంలో ఈ నాయకుడు ఏ గోడ దుంకుతారో అంటూ ఈ భూ పంపిణీ కార్యక్రమంలో పలువురు విమర్శించుకోవడం సోచనీయం.

# మేళ తాళాలతో తమ్మయ్య దొడ్డికి అక్షింతల శోభాయాత్ర

కుందుర్పి, మేజర్ న్యూస్ : అయోధ్యలో నూతనంగా నిర్మించబడుతున్న అయోధ్య రామాలయంలో జనవరి 22 2024 తేదీన బాలరాముని విగ్రహప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా దేశంలోని ప్రతి కుటుంబానికి అయోధ్య రాముని ఆశీర్వాదాలు అక్షింతల రూపంలో చేరాలని శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించారు. అందులో భాగంగా అయోధ్య రాముని అక్షింతలు మండలకేంద్రంలోని రామలయం నుండి తమ్మయ్య దొడ్డి గ్రామానికి మేళా తాళాలతో పాదయాత్ర చేసుకుంటూ శ్రీరామభక్తాదులు అక్షింతలను తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా తమ్మయ్య దొడ్డి గ్రామ పెద్దలు, భక్తాదులు మాట్లాడుతూ అయోధ్య రాముని అక్షింతలు తమ్మయ్య దొడ్డికి రావడం మనందరి పూర్వకజన్మ సుకృతం వీటిని ప్రతి ఇంటికి చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టీచర్ రామాంజి, చంద్ర, పాలయ్య, కక్కయ్య, బొరయ్య మరియు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ కళ్యాణదుర్గం మండల శాఖ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ కళ్యాణదుర్గం మండల శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ మండల విద్యాధికారులు విజయ కుమారి బాబురావు చేతుల మీదుగా మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో ఏపీటీఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ బి చెన్నకేశవ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, రమేష్, పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, పి రవి సీనియర్ నాయకులు రాపా నారాయణస్వామి, ఆనంద్, భాస్కర్, పి నారాయణస్వామి, గౌని పాతిరెడ్డి, బాల ప్రసాద్, తిప్పే స్వామి, హరిహర నాథ్ లక్ష్మీనారాయణ, కరుణాకర్, వెంకటేశ్వర్లు నాయక్, మండల నాయకులు గురుమూర్తి స్వామి, నాగేంద్ర, వెంకటేశులు, ఎర్రి స్వామి తదితరులు పాల్గొని డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేశారు.

**ఉపాధ్యాయుల సమస్యల కోసం ఏపీటీఎఫ్ ఎప్పుడు ముందుంటుంది : జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్**

క్యాలెండర్ల ఆవిష్కరణ అనంతరం ఆ శాఖ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ఓ ప్రకటనలో తెలియజేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాటలో ఏపీటీఎఫ్ ఎప్పుడు ముందుంటుందన్నారు ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లు పూర్తి కావస్తున్న ఏ ఒక్క ఉపాధ్యాయ సమస్య కూడా తీరకపోగా వేలాది సమస్యలు కొత్తగా పుట్టుకొచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం వివిధ జీవోల పేరుతో ఉపాధ్యాయ రంగాన్ని నీరు గారుస్తుందని జీవో నెంబర్ 117 పేరుతో గ్రామీణ విద్యని అతలాకుతలం చేసి విచ్చిన్నం చేసిందని కొత్త పోస్టులను నియమించకపోగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను ఎత్తివేసారని డిఏ బకాయిలు పిఆర్సి బకాయిలు అన్ని రకాల పిఎఫ్ లోన్లు ఏ ఒక్కటి కూడా సజావుగా పరిష్కరించలేకపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే దిశగా చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా రాయల్ వెంకటేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు.



## భూ హక్కు చట్టం రద్దు చేయాలని
# దశలవారి పోరాటాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

రాజకీయ దళారీ కబ్జాదారులకు చుట్టంగా ఉన్న భూహక్కు చట్టం జీవో నెంబర్ 27 ను రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూమి ఇతర స్థిరాస్తి హక్కులను న్యాయవ్యవస్థ పరిధిలో నుండి తొలగించి అధికార పార్టీ రాజకీయ దళారి కబ్జాదారులకు అప్పగించడమే చట్టం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ చట్టం అమలు అయితే భూ హక్కుదారులకు తీవ్ర నష్టం జరుగుతుందని అధికార పార్టీ రాజకీయ దళారీదారులకు సెటిల్మెంట్స్ చేసుకోవడం జరుగుతుందని, వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. అధికార పార్టీ పర్యవేక్షణలోనే మండల భూ హక్కు చట్టం టైటిలింగ్ ఆఫీసర్ ఉంటాడని తెలిపారు. భూ హక్కు చట్టం రద్దు కోసం కోసం రైతాంగాన్ని సమీకరించి దశలవారి పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు పోతలయ్య, ఇల్లూరు నల్లప్ప, సంగప్ప ఒన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

## గోడపత్రికలు విడుదల చేసిన ఎంఈఓ

కుందుర్పి, మేజర్ న్యూస్ : ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వదాన్య సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, ఎస్కేచారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, గాయకులు లెనిన్ బాబు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన పోస్టులను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విడుదల చేశారు. ప్రఖ్యాత భారత గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన టాలెంట్ టేస్టో మండల వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో 9, 10 తరగతిలో చదివే విద్యార్థులు అర్హులని ఈ నెల పదో తేదీలోపు ముందుగా దరఖాస్తు చేసుకున్న 400 మంది విద్యార్థులకు మాత్రమే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రముఖుల చేతుల మీదుగా ఫిబ్రవరి 5వ తేదీన నగదు బహుమతి, సర్టిఫికెట్, మొమెంటో ప్రదానం చేస్తామన్నారు.విద్యార్థులలో పరీక్షల భయం పోవాటానికి వారు భవిష్యత్తు పోటీ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం టాలెంట్ ట్రస్ట్ బ్రోచర్లను ఆవిష్కరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్టప్ప, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ నిర్మల, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి.రాజు, కోఆర్డినేటర్లు దిలీప్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు తిమ్మప్ప, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా డబ్బులను వసూలు చేస్తున్న మీ సేవ నిర్వాహకుడు నాగేంద్రపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలో మీసేవ కేంద్రం నిర్వహిస్తున్న నాగేంద్ర పై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులు వివరాల మేరకు నాగసముద్రం గ్రామానికి చెందిన వాల్మీకి ముత్యాలమ్మ బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఆమెకు ఉన్న 20,000 రూపాయలలో పదివేలు తీసుకోవడానికి వెళ్లిందన్నారు. బ్యాంకు అధికారులు 20 లోపు బ్యాంకు మిత్రతో తీసుకోవాలని తెలపడంతో అదే గ్రామానికి చెందిన నాగేంద్ర గౌడు వద్దకు వెళ్లారు. నాగేందర్ గౌడ్ ఆమెతో వేలిముద్ర తీసుకొని నెట్వర్క్ సరేగా లేదంటూ మరో గంట తర్వాత రమ్మని ఆమెకి తెలిపినట్లు చెప్పారు. నాగేంద్ర గౌడ్ అదను చూసుకొని ఆమె ఖాతా నుండి పదివేల రూపాయలు డ్రా చేసుకున్నారు. ఈ విషయం బ్యాంక్ అధికారులు నాగేంద్ర గౌడ్ ఖాతాకిలో వెళ్లినట్టు ధృవీకరించినా అతను ఒప్పుకోకుండా మీ ఖాతాను హ్యాక్ చేశారని అది నాకు సంబంధం లేదంటూ బుకాయించాడు. ఈ మేరకు బాధితులు బ్యాంకు ట్రాన్సాక్షన్ వివరాలు తీసుకొని రూరల్ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేశారు. ఇతను ఆగడాలు ఇంతటితో ఆగకుండా కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విశ్వబ్రాహ్మణ పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిన విధానం గురించి గ్రామంలో దాదాపు 500 నుంచి 700 మంది దాకా ఆశ చూపెట్టి ఒక్కొక్కరి నుండి రూ.150 నుండి రూ 300 దాకా వసూలు చేశారు. గ్యాస్ కనెక్షన్ ఉన్న మహిళలు ఈ కేవైసీ ఉచితంగా చేయాల్సి ఉండగా రూ.100 నుండి రూ.250 వరకు వసూలు చేస్తున్నాడు. ఇంతటితో ఆగకుండా గ్రామంలో ఉన్న లబ్ధిదారులను బ్యాంకు అధికారులు 20వేల పైన ఉంటేనే మా దగ్గరికి రావాలంటూ అంతకు లోపుగా ఉంటే బ్యాంకు మిత్రులకు వెళ్లాలని నిబంధనలు విధించడంతో ఇతను కొద్ది పెద్ద ఆదాయంగా మారింది. డబ్బులు డ్రా చేసే ఏ వ్యక్తి నుంచి అయినా సరే వందకు పది రూపాయలు వసూలు చేయడం ఇతని వ్యాపారం. మండల కేంద్రానికి సుదూరంగా ఉన్న ప్రాంతం నుండి ప్రజలు రాలేక అతనొక లంచాలు ఇవ్వడం అలవాటు పడ్డారు. ఈ విషయమై తాసిల్దార్ ను వివరణ కోరగా రేపు పిలిపించే మాట్లాడుతాం అన్నారే తప్ప అక్కడ జరిగే తథాంగం గురించి ఏమీ విచారించలేకపోయారు. కులం ఆదాయ ధ్రువీకపత్రాల కోసం నాగేంద్ర గౌడ్ వద్దకు వెళుతున్నారు. సచివాలయంలో ఏ ఉద్యోగి లేకపోవడంతో గుర్రపాడు గ్రామాల ప్రజలు ఆయన అడిగినట్టుగా చెల్లించుకోవడం తప్పడం లేదు. గ్యాస్ కనెక్షన్ కోసం ఉజ్వల పథకం కింద లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పనిసరి దాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను నిత్యం మోసం చేయడం దారుణం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని అతడి లైసెన్స్ లో రద్దు చేయాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.





## ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణే లక్ష్యంగా

# జగనన్న ఆరోగ్య సురక్ష

### ప్రతి కుటుంబం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని గన్నేవారి పల్లి నందు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ఎంఈవో కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో వైయస్ఆర్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని సీఎం జగన్మోహన్ రెడ్డి వల్లే ఇది సాధ్యమైంది అని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రభుత్వఅధికారులు ఎంపీడీవో రంగారావు, ఈ ఓ ఆర్ డి జిలాన్ భాష, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు ఆలూరు రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.





## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎం గౌతమి

### ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లది

### జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ గౌతమి ఐఏఎస్ కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రుద్రంపేట నందు ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా వాలంటీర్లు మరియు ఆరోగ్య సిబ్బంది చురుగ్గా పనిచేయాలని దీర్ఘకాలిక సంబంధిత జబ్బులు ఉన్న వారిని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే పేషెంట్లు అందరిని ఈ క్యాంపునకు తీసుకొని వచ్చి సంబంధిత వైద్యుల ద్వారా పరీక్షలు జరిపించి తగు వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అందించే వైద్య సహాయం ఇటీవల ప్రభుత్వం 5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచిన విషయాన్ని వారు గుర్తు చేశారు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి అక్కడ గర్భవతుల కు అందే వైద్య సేవల పై ఆరా తీశారు. అలాగే కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి అర్హులైన అందరికీ కంటి ఆపరేషన్ లను చేయించాలని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.యుగంధర్, డా.పాల్ రవి కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మనోజ్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులు తీసుకునే ఎరువులు, పురుగుమందులకు సంబంధించి ఖచ్చితమైన రసీదులు అందజేయాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ చంగల్ రాయుడు హెచ్చరించారు. పట్టణములో పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఏ డి ఏ మండల వ్యవసాయ అధికారి శుభకర్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా సీతారామ ఎంటర్ప్రైజెస్, శ్రీ సాయి రామప్ప ఫర్టిలైజర్, మహాలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక దాడులు జరిపారు. దాడులు నిర్వహించిన దుకాణాల్లో గుర్తించిన అనుమతులు లేని మందులు వరుసగా రూ.1,60,000లు, రూ.70,000లు, రూ.30,000ల వేల మందుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు, పురుగు మందులకు దుకాణా దారులు అవసరమైన రసీదులు ఇవ్వకుంటే వ్యవసాయ అధికారులకు తెలుపాలని చెప్పారు. ఎరువులు, పురుగుమందుల ధరల పట్టికను బయట ప్రదర్శించాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, పురుగుమందుల విక్రయాలు జరపాలని లేదంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు.





## ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర అబ్జర్వర్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మంగళవారం నుండి జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించడం కోసం స్టేట్ అబ్సర్వర్ గ. వైద్య విధాన పరిషత్. సెక్రటరీ. శ్రీ మతి పద్మకుమారి జిల్లాకు విచ్చేసి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి తో కలిసి అనంతపురం రూరల్ రుద్రంప్తేట. మరియు కూడేరు పరిధిలోని గోట్కూరు లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్స్ ను పరిశీలించడం గరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికి. సూచనలిస్తూ పగడ్బందీగా క్యాంప్స్ ను నిర్వహించాలని అదేవిధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సహాయం ఇటీవల ప్రభుత్వం 5 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచిన విషయాన్ని తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.యుగంధర్, డా.పాల్ రవి కుమార్, డాక్టర్ మనోజ్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో... వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతాం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కనీస వేతనం, గ్రాట్యుటీ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరియైన విధానం కాదని, తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపుతామని అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి హెచ్చరించారు. ఉరవకొండలో అంగన్వాడీల నిరవధిక సమ్మె మంగళవారంతో 22 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. మూడు వారాలుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. చర్చలకు పిలవడం, బెదిరింపు ధోరణి ప్రదర్శించడం రివాజుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, సిఐటియు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, శ్వేత నాగు, జ్యోతి, తులసి బాయ్, రంగమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ మ్యాచ్‌లు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడా మైదానాలలో మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం బెలుగుప్ప సన్రైజర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్ మ్యాచ్‌లు 4 పోటీలు హెూరాహెూరీగా సాగాయి. ఈ పోటీలు సన్రైజర్స్ పాఠశాల ఆవరణంలో ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ, పాఠశాల కరెస్పాండెంట్ మారెన్న ముఖ్య అతిథిలుగా పాల్గొని వారి చేతుల మీదుగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, కేజీబీవీ పిడి సంధ్య, గంగవరం పీడీ తిమ్మరాజు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## యాడికి ఎస్సై గురుప్రసాద్‌ను సన్మానించిన ముస్లిం సోదరులు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డిను మంగళవారం మసీదు పెద్దలు ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర సందర్భంగా ఎస్ఐను మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో శాలువా కప్పి పూలమాల వేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో మీరు ప్రజలు పొందుకుంటున్నారంటూ ముస్లిం సోదరులు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కొనియాడారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తనిఖీ చేశారు. స్టేషన్ లోని పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న పూర్వపు కేసులు ను సత్వరం పరిష్కరిం చాలని సిబ్బందికి సూచించారు. సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ మండ లంలో అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కర్ణాటక మద్యం, గుట్కా, ఇసుక, అక్రమంగా తర లిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాల న్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని అన్ని పోలింగ్ బూతులు పరిశీలించి సమసా త్మక పోలింగ్ బూతు లను గుర్తించాల న్నారు. గ్రామాల్లో ఎవ రైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సూర్యనారాయణ, సిబ్బంది రమేష్, భాస్కర్, చంద్రహాస్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## ఈవీఎంలలో ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమం

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఈవీఎంలలో ఎలా ఓటు వేయాలని అన్న విషయాలపై వీఆర్వో వాసుదేవ రెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం పలు నల్లమాడ చౌటు కుంటపల్లి కురుమాల తదితర గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను ఎలా వినియోగిం చుకోవాలి గ్రామీణ ప్రాంతాలలో కొంత మంది ఓటు వేయక పోవడం అలాంటి వారికి ఈ అవగాహన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిఎల్ వో లు అనిల్ కుమార్, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ లోకేష్, వీఆర్ఏ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజలోకి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా తీసుకుపోతు న్న దేశం పార్టీ నాయకులు కోనంకి శేఖర కేశవ నాయుడు అమ్మినేని నల్లమాడ ప్రసాద్ రెడ్డి మల్లికర్జున అంజి నేయులుకు తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ మేనిఫెస్టోలను ప్రజలకు తెలియజేస్తూ పతకాలను చేరవేస్తూ ప్రజలకు తెలియని విషయాలు తెలియజేస్తూ సోషల్ మీడియా ద్వారా తెలియజేయడం శుభసితం ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

## చోళసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం




లేపాక్షి మేజర్ న్యూస్: మండలంలోని చోళ సముద్రం గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ నందిని అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఐదు దశల్లో ఉచితంగా ఏడూ రకాల పరీక్షలు అందించే వైద్య సదుపాయాలతో పాటు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా 126 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ నరసింహనా యుడు, తాసిల్దార్ కే.బాబు,డాక్టర్ వెంకట చిరంజీవి, వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఏపీపీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలరాజ్ గురుకుల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు మంగళవారం హార్ట్ టో హెల్ప్ చారిటబుల్ మోడల్ పేపర్స్ ను పంపిణీ చేశారు. తాత బ్రహ్మ సహకారంతో ఉపాధ్యాయుల సంఘం ప్రతి సంవ త్సరం సబ్జెక్టులో 20 సంవత్సరాల గల ఉపాధ్యాయులు తయారు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి పేపర్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు మూడే రవి నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కార్మికుల సమ్మెతో పుట్టపర్తిలో పేరుకుపోయిన చెత్త దిబ్బలు

### - దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న భక్తులు పట్టణవాసులు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** డిమాండ్ల పరిష్కారం కొరకు మున్సిపల్ కార్మికులు వారం రోజులుగా విధులు బహిష్కరించి సమ్మెకు దిగడంతో పుట్టపర్తి పట్టణంలో చెత్త దిబ్బలు పేరుకు పోతున్నాయి. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పుట్టపర్తి మున్సిపల్ కార్మికులు వారం రోజులుగా విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణం లోని ప్రధాన రహదారి తో పాటు పలు వీధులలో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. చెత్తకుప్పల పై పందులు పెద్ద సంఖ్యలో సంచరిస్తుండ డంతో వాటి నుంచి వచ్చే దుర్వాసనతో సత్యసాయి మహా సమాధి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు పుట్టపర్తి పట్టణవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోయింది. సత్యసాయి విద్యాసంస్థల కు చెందిన విద్యార్థులు ఈ రహదారి గుండా ప్రశాంతి నిలయం కు వచ్చి వెళుతూ దుర్వా సన భరించలేక ముక్కులు మూసుకుని వెళ న్నారు. పట్టణంలోని గోకులం, చిత్రావతి రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, సమాధి రోడ్డు, ప్రధాన రహదారి తో పాటు గోపురం 2, 3,4 వీధులలో చెత్త కుప్పలు పేరుకు పోయాయి. చెత్త కుప్పలకు తోడు పలుచోట్ల డ్రైనేజీ పొంగి ప్రవహిస్తోంది.డ్రైనేజ్ మ్యాన్ హోల్ ద్వారా పలుచోట్ల మురికినీరు ఉప్పొంగుతూ ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. ప్రధాన రహదారిపై మురికి నీరు ప్రవహిస్తు న్నడంతో వాటి ద్వారా వచ్చే దుర్వాసనతో చుట్టుపక్కల గృహాలకు చెందిన వారితో పాటు రహదారి గుండా వెళ్లే వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్ నుండి పొంగి ప్రవహిస్తున్న మురికి నీటికి అడ్డుగా ఉన్న వాటిని తొలగించడానికి కార్మికులు ముందుకు రాకపోవడంతో పట్టణంలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ నీరు ఉప్పొంగుతోంది. దీనివల్ల పట్టణంలో చాలా ప్రాంతాలలో మురికినీటి ప్రవాహంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి డ్రైనేజీ సమస్యతో పాటు పట్టణంలో చెత్తాచెదారం లేకుండా చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ప్రభు త్వం చేపట్టిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని కదిరి శాసనస భ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మును పెన్నడు ఇవ్వనంత ప్రాధా న్యత పేదవారి వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చార న్నారు. గత సెప్టెంబర్ నెల నందు మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించగలి గామన్నారు. అంతే స్థాయిలో వివిధ రకాలైన టు వంటి స్పెషలిస్టుల ద్వారా పేదవారికి వైద్య సేవలను అంది స్తున్నామన్నారు. పేద వారి వైద్యానికి ప్రభు త్వమే భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యావత్ దేశంలో ఎక్కడ కూడా పేదవారి వైద్యం పట్ల ఇటువంటి వెసులు బాటు ఎక్కడా కల్పిం చలేదని, కేవలం ఆంధ్ర రాష్ట్రంలో ఈవిధమై న విధానం అమలుప రుస్తున్నార న్నారు. ప్రజ లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణా రెడ్డి, ఎంపిడిఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్, వైద్యాధికారిణి కల్పనా రెడ్డి, కన్వీనర్ హైదర్ వలి, వైస్ ఎంపీపీ నారా యణ స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, గోవింద్ రెడ్డి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, నాసు నారసింహులు తదితులున్నారు.

# తొలగించిన వాలంటీర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** ప్రభుత్వానికి పోస్ట్ మ్యాన్ లాగా పని చేసే 8మంది వాలంటీర్లను నిర్లక్ష్యణంగా తొలగించడం దుర్మార్గమని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేసు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ రాయ దుర్గం పట్టణంలో ఉన్న వాలంటీర్లు 4 సంవత్సరాల 9 నెలలు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో కీలకపాత్ర పోషించిన వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం వజ్ర అవార్డు పలు రకాల పేర్లతో సత్కరించారన్నారు. అయితే వాలంటీర్లు ప్రభుత్వానికి సానుకూలంగా పనిచేస్తూ చాలిన జీతాలతో ఇన్ని రోజులు పని చేసినప్పటికీ వారి జీతాలు పెంచమని గ్రూప్ లో వచ్చిన మెసేజ్ కి లైక్ చేసి ఫార్వర్డ్ చేసినందుకు గాను వాలంటీర్లపై ఏకపక్షంగా మున్సిపల్ కమిషనర్లు ,ఎంపీడీవోలు ప్రభుత్వ కార్యకలాపాలకు వ్యతిరేకంగా మెసేజ్లు చేశారని ప్రభుత్వం తొలగించమని ఆదేశాలు జారీ చేశారన్నారు. అందులో భాగంగా8 మంది వాలంటీర్లు సరిగ్గా విధులు నిర్వహించకుండా విధులకు హాజరుకాకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శనివారం నోటీసులు జారీ చేసి ఆదివారం కావడంతో 24 అవర్స్ గడిచిందని 8 మంది వాలంటీర్లను కమిషనర్ తొలగించడం దుర్మార్గం అన్నారు. విధులనుంచి తొలగించిన వాలంటీర్ లను యధావిధిగా తీసుకోవాలని సీపీఐ గా డిమాండ్ చేస్తున్నాం.. వాలంటీర్లతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిప్పేస్వామి నర్సింహులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాలు మేరకు పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించి మద్యం, గంజాయి, నిషేధిత గుట్కా వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టారు. అంతేకాకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించని వాహన చోదకులు పై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ చేపట్టి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోతుకుంట రోడ్డు సమీపానగల నూతన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణమైన గదులను పూర్తిగా పరిశీలించారు. క్లీనింగ్, పెయింటింగు, కాంపౌండ్, తదితర వాటిని పరిశీలిస్తూ పెండింగ్లో ఉన్న పనులను వెనువెంటనే మరో పది రోజుల లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఎక్కడా ఎటువంటి పెండింగ్ పనులు లేకుండా పూర్తి దశలో అయ్యే విధంగా సూపర్డెంట్ కూడా ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. సంక్రాంతి పండుగ లోపు పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆసుపత్రి 12 కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మాణం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నూతన ఆసుపత్రి పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఈ నూతన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రసవాలు, గర్భిణీ స్త్రీలకు వైద్య చికిత్సలు, నవజాత శిశువుల సంరక్షణ తదితర వాటికి వైద్య చికిత్సలు నిరంతరంగా ఉంటాయని తెలిపారు. అవసరమైతేనే రెఫర్ చేస్తామని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని కూడా పాత ఆసుపత్రి, నూతన ఆసుపత్రులలో కూడా విధులు కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలందరికీ అన్ని రకాలుగా వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యాన్ని కాపాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మీకాంతరెడ్డి, డి ఈ చెన్నారెడ్డి, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరనారాయణకే టికెట్ కేటాయించాలి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ సల్ల ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజినప్ప మరియు నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల సమస్య లను తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ కష్టకాలంలో పార్టీని ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే శంకర్నారాయణ కె పెనుగొండ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని మండల వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు తప్పుదంటూ ఊహాగానాలు రావడంతో ఒకప్పుడు పెనుగొండ నియోజకవర్గం టిడిపికి కంచుకోట అన్నారు వైసిపి పార్టీ ఏర్పడిన తర్వాత పెనుగొండ ఇన్చార్జ్ లు గా శివారెడ్డి మంగమ్మ బాబు రెడ్డి పని చేశారన్నారు. అయినప్పటికీ పెనుగొండలో ఎటువంటి మార్పు రాలేదన్నారు 2013లో పెనుగొండ బాధ్యతలు శంకర్ నారాయణకు కేటాయించిన వెంటనే రాత్రి పగలు కష్టపడుతూ కష్టం వచ్చినా కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపించారు. 2014లో ఓటమి పాలైన కూడా కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ వెన్నంటి నడిచిన వ్యక్తి శంకర్ నారాయణ అందుకే 2019లో శంకర్ నారాయణ ను ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించుకున్నారు. అదే ఊపుతో ఎవరు ఊహించని విధంగా సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లను కూడా గెలిపించుకున్న ఘనత శంకర్ నారాయణది అలాంటి వ్యక్తిని కాదని కొత్త వ్యక్తికి బాధ్యతలు కట్టబెడితే ఈసారి డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించుచున్నారు. కొత్త వ్యక్తి అందర్నీ పరిచయం చేసుకొని నియోజకవర్గ తిరిగే లోపు పుణ్యకాలం కాస్తా ముగిసిపోతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి వైసిపి నాయకుడు కార్యకర్త ప్రజా ప్రతినిధి కూడా శంకరన్న నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అధిష్టానం కూడా దీనిని గుర్తించి మరోసారి మాల గుండ్ల శంకర్ నారాయణకు అవకాశం ఇస్తే 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగులూర్ బాబు, సచివాలయ కన్వీనర్ శ్యాంసుందర్, కొండల రాయుడు, నారాయణ మరియు ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన వికసిత్

# భారత్ సంకల్పయాత్ర వేడుకలు

**- అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 2వ తేదీ వరకు మూడు రోజులు పాటు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబడిన 17 పథకాల వికసిద్భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం అత్యంత వైభవంగా విజయవంతం అయింది. చివరి రోజు మంగళవారం నాడు పట్టణంలోని కదిరి గెట్ దిమ్మిలా సెంటర్ వద్ద ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత రెండు రోజులు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న నిర్వహించగా, చివరి మూడవరోజు అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన వికసిత్ బారత్ సంకల్ప యాత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ వేడుకల్లో బత్తలపల్లి రోడ్డు, గుడ్ షెడ్ కొట్టాలా, చంద్రబాబు నగర్, శారద నగర్, శాంతినగర్, తిక్క స్వామి నగర్, కేశవ నగర్, శివానగర్, సంజయ్ నగర్, గీతా నగర్ లకు సంబంధించిన వార్డుల పరిధిలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 17 పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులతో స్వయంగా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమము యొక్క వివరాలు వాటి ప్రయోజనాలు గూర్చి ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఓబులేసు, జింక చంద్రశేఖర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ వాహనం ద్వారా ఏర్పాటుచేసిన వీడియో ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రయోజనాలను చూపించారు. తదుపరి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన 2024 క్యాలెండర్ లను విడుదల చేశారు. లబ్ధిదారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ముఖాముఖిలో కేంద్ర ప్రభుత్వము యొక్క సంక్షేమ పథకాలు అందాయా? లేదా? లాంటి విషయాలపై ఆరా తీసి, అప్పటికప్పుడే సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే సుఖవంతమైన జీవితము లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్ల కేతా లోకేష్, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ డిఈలు– ప్రకాష్, వీరేష్, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, టిపిఓ.సాయి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి, టిపిఆర్ఓ. సుబ్బరాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు 2024 నూతన నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సల్ల ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజినప్ప మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల ప్రక్షాన నిలుస్తూ అక్షరమనే ఆయుధం తో అవినీతి పై ఉక్కు పాదం మోపుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల ప్రక్షాళన నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్సి ఇంచార్జ్ కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కంది పొలాలలో పంట కోత ప్రయోగాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పంట కోత ప్రయోగాలలో భాగంగా మంగళశారం మండల పరిధిలోని వడిగేపల్లి మరియు జక్కసముద్రం గ్రామాలలో ఎంపిక కాబడిన కంది పంట గల పొలాలలో పంట కోత ప్రయోగాలను ఓరియంటల్ ఇన్సురెన్స్ కంపెనీ తరఫున గోరంట్ల మండల కో–ఆర్డినేటర్ ఎ బాబు మరియు పుట్టపర్తి మండల కోఆర్డినేటర్ జె రవినాయక్ సంబందిత రైతులు ఆర్‌బికె ఇంచార్జ్ లు మండల వ్యవసాయ అధికారి బి మునికృష్ణ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలను నిర్వహించడం జరిగినది.

## జయహో బీసీ మహాసభను జయప్రదం చేయండి

**- హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం రాష్ట్ర పార్టీ తలపెట్టిన జయహో బిసి మహాసభను జయప్రదం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పిలుపునిచ్చాడు. ఆయన మాట్లాడుతూ ఈనెల నాలుగవ తేదీన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయం మంగళగిరి నందు జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జయహో బిసి మహాసభ నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో అన్ని పార్లమెంటులో జయహో బిసి ప్రచార వాహనాలు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించబడతాయని, కావున హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిలు, నియోజకవర్గంలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు అదేవిధంగా బీసీ సెల్ రాష్ట్ర కమిటీ లో ఉన్నవారు సాధికార కమిటీలో ఉన్న రాష్ట్ర కమిటీ పార్లమెంటు కమిటీ ,నియోజకవర్గ కమిటీ లో ఉన్నవారు ప్రతి ఒక్కరూ ఈ నెల 4వ తారీఖు 10 గంటలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం మంగళగిరి చేరుకొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీరాముని అక్షింతలు అందజేత



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు పరిధిలోని బండమీద పల్లి గ్రామాల్లో అయోధ్య శ్రీరామ చంద్రుని చిత్ర పటం, ఆహ్వానపత్రాలు, అక్షింతలను గడప గడపకు అయోధ్య రాముడు కార్యక్రమంలో అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో ఆయా గ్రామాల హిందూ ధర్మ రక్షా సమితికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాల్లో రామనామస్మరణతో శ్రీ రాముల కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బౌద్ధిక్ ప్రముఖ్ జూటూరు రమేష్ మాట్లాడుతూ దేశంలోని యువత దేశభక్తికి మరియు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ పుట్లూరు సుదర్శన రెడ్డి, ఖండ కార్యవాహ లోకేశ్ మరియు అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు తలారి మాధవయ్య, శంకరప్ప, సాకే రామాంజనేయులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్



నల్లమాడ, మేజర్ న్యూస్ : నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను మంగళవారం నల్లమాడలో స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వ ర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగానే తహసీల్దార్ దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య ప్రజలకు అందిస్తున్న వార్త కథనాలు సమా జానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని మంచి విశ్లేషణతో కూడిన వార్త అంశాలు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక పాత్రికేయుడు గంగులప్ప, తహసి ల్దార్ కార్యాల సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు ఉన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం నందు ఆవిష్కరణ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు చేరువై ప్రతి రోజు నిజాలను నిర్భయంగా ప్రచురితం చేస్తూ ప్రజల మనసును చూరగొంటుందని పేర్కొన్నారు. పాఠకులకు మరింత చేరుకోవడంతోపాటు, ప్రజా సమస్యలపై పరిష్కారానికి మరింతగా మరింతగా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సూర్య దినపత్రిక పాత్రికేయుడు ప్రభాకర్ , గంగిరెడ్డి, అరుణ్, శివారెడ్డి, నరేష్, సింహాద్రి, బాలాజీ, శ్రీనివాసులు, ప్రిన్సిపాల్, కట్ట వెంకటేష్, ఇంతియా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ దైనందని, కాలమాని ఆవిష్కరణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) దైనందిని, కాలమాని స్థానిక మండల వన రుల కేంద్రం నందు ఎంఈఓ గోపాల్ నాయక్ ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ ఎస్టీయూ డైరీ చాలా ఆకర్షణీయంగా ఉన్నదని, డైరీలోని అంశాలు చాలా ఉప యోగ కరంగా ఉన్నా యని కొనియాడారు. ఉపాధ్యాయులకు ఉపయోగపడే అనేక రకాల జీవో లను పుస్తకంలో పొందు పరచారన్నారు. ఉద్య మాల ద్వారా ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు ముందుం టుందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్ జిల్లా అధ్యక్షులు రామం జులు, ప్రధానోపా ధ్యాయురాలు శిరీష, జిల్లా కౌన్సిలర్లు వెంకటే శ్వర్లు, రమణ నాయక్, మండల బాధ్యులు రామాంజనేయులు, వీర మహేశ్వర , ధనం జయ రెడ్డి, పర్వత రెడ్డి, చరణ్, రామ్మో హన్, లాలూ సాబ్, మురళి, షరీఫ్, షఫీ, రిజ్వానుల్లా ఖాన్, సుదర్శన్ గోపాల్ తది తరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సామాజిక తనిఖీ



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని జడ్పీహెచ్ఎస్ రత్నగిరి జడ్పీహెచ్ఎస్ కాకి జెడ్పిహెచ్ఎస్ రోళ్ల ,ఎం పి పి ఎస్ బీజీహళ్లి పాఠశాలల్లో సోషల్ ఆడిట్ జరిగింది. ఈ సోషల్ ఆడిట్లో పాఠశాలకు సంబంధించి 134 అంశాలను పరిశీలించడం జరిగింది అందులో ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం పాఠశాల లైబ్రరీ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు పాఠశాల స్టాక్ రిజిస్టర్లు మరియు ఇతర రిజిస్టర్లు విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు మొదలు అంశాలపైన ఆడిట్ టీం సభ్యులు కిష్టప్ప సరస్వతి తులసి పరిశీలించారు వీరితోపాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షునిగా జానకిరామయ్య నియామకం

అనంతపురం మేజర్ న్యూస్ : వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య ను నియమిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మంగళవారం నగరంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. పెద్దన్న మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన విహెచ్పిఎస్ అధ్యక్షుడు వికలాంగులకు అందుబాటులో ఉండాలని వికలాంగుల సంక్షేమం కోసం పనిచేయాలని వికలాంగుల పెన్షన్ల కోసం బ్యాక్లాగ్ పోస్టుల కోసం ఉద్యమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, పుట్టపర్తి జిల్లా విహెచ్పిఎస్ అధ్యక్షులు సురప్ప, వీహెచ్పీఎస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, మహిళా నాయకురాలు ఉసేన్ బీ, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల కుంట రామాంజనేయులు, మరుగుజ్జుల సంఘం అధ్యక్షులు మద్దిలేటి పాల్గొన్నారు.





## రఘువీరారెడ్డిని కలిసిన దాసప్ప ఆచార్

అగళి మేజర్ న్యూస్ : మాజీ మంత్రివర్యులు సి డబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని సోమవారం అగళి గ్రామానికి చెందిన గోల్డ్ స్మిత్ దాసప్ప ఆచార్ కుటుంబ సభ్యులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నీలకంఠాపురం దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి రఘువీర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం పొందినట్లు దాసప్ప ఆ చార్ తెలిపారు. తన కుటుంబం మొదటి నుంచి రఘువీరా రెడ్డికి సన్నిహితులమని ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటామని ఈ సందర్భంగా దాసప్ప ఆచార్ తెలిపారు.

## వివాహానికి ఆర్థిక సహాయం అందించిన బత్తల హరిప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ :

కదిరి మండలం లోనికుమ్మరవాండ్లపల్లి పంచాయతీ నందు మౌజన్ కాలనీ లోఉన్న ముస్లిం యువతి పెళ్ళి కై వైఎస్ఆర్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు. డా. బత్తల వెంకటర మణ ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు బాహావుద్దీన్, బాబా ,పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

అమడగూరు, మేజర్ న్యూస్ :

జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు శ్రీరామ రక్ష అని తహసిల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీవో మునెప్ప లు పేర్కొన్నారు. మంగళవారం చీకరేవులపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 హెల్త్ క్యాంప్ నిర్వ హించారు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగు లు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీ క్షలు నిర్వహించి, 300 మంది రోగులకు ఉచి తంగా మందులు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీవో మునెప్ప లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వైద్య సిబ్బంది సంద ర్శించి ఆయా కుటుం బాలలో వివిధ జబ్బులతో బాధప డుతున్న వారిని గుర్తించి వారికి అవసరమయ్యే వైద్య పరీక్షలతోపాటు, ఉచితంగా అవసర మయ్యే మందులు పంపిణీ చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమాన్ని మండ లంలోని వివిధ రోగాలతో బాధప డుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, వైద్యాధికారిని మోనా, అపర్ణ, వైద్య సిబ్బంది ఫక్రుద్దీన్, ఇర్ఫాన్ భాష, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రతి పేదవారికి ఇంటి వద్దకే మెరుగైన వైద్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం స్థానిక బుక్కపట్నం మండలం పంచాయతీ ఆఫీస్ ఆవరణంలో బుక్కపట్నం మేజర్ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సచివాలయ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి జిల్లా సలహా మండలి చైర్మన్ అవుటాలా రమణరెడ్డి ఎంపీడీవో జి శ్రీనివాసులు ఈఓఆర్డి ఇందిరాబాల డాక్టర్ సునీల్ డాక్టర్ ఎస్ రాధ గైనకాలజిస్ట్. డాక్టర్ ఎం భార్గవ ఆప్తమాలజీ బషీర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 221 మంది వైద్యులను పరీక్షించి వైద్య సేవలు అందించామని 60 మంది కంటి పరీక్షలు నిర్వహించామని డాక్టర్ సునీల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ విఆర్వోలు లక్ష్మీనారాయణ రెడ్డి రామాంజనేయులు ఎంఎల్ హెచ్పిజి మానస సూపర్వైజర్ శాంతి హెల్త్ అసిస్టెంట్ మురళి ఏఎన్ఎం రామాంజినమ్మ ఎల్ టి స్రవంతి. వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

## దుగినేపల్లికి వాలంటీర్‌ను నియమించండి సారూ..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :తనకల్లు మేజర్ పంచా యతీలోని దుగినేపల్లి గ్రామ వాలంటీర్ పోస్టు గత 5 నెలలుగా ఖాళీగా ఉంది. గతం లో పనిచేసిన వాలంటీర్ బిఎల్ఓ విధుల్లో జోక్యం చేసుకోవడంతో అధికారులు విచారణ జరిపి ఆ వాలంటీర్‌ను తొలగించారు. అయితే అప్పటినుండి నేటి వరకు గ్రామ వాలంటీర్ పోస్ట్ ఖాళీగా ఉంది. గ్రామానికి చెందిన నిరు ద్యోగులు చాలా మంది ఉన్నారని, కానీ ఇంత వరకు పోస్ట్ భర్తీ ఎంపీడీవో, ఉన్నతాధికారులు చొరవ చూపలేదని వారు వాపోతున్నారు. వాలంటీర్ లేని కారణంగా పింఛన్ల పంపిణీ , ప్రభుత్వం నిర్వహిస్తు న్న కార్యక్రమాలను తెలిపేవారు కరువ య్యారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వాలంటర్ పోస్ట్ ఖాళీ ఏర్పడితే భర్తీ చేయా ల్సి ఉండగా ఎంపీడీవో అసలు పట్టించుకోవ డంలేదని గ్రామానికి చెందిన నిరుద్యోగులు వాపోతున్నారు. ఇప్ప టికైనా సచివాలయ కార్యదర్శి, ఎంపీడీవో పూల నరసింహులు స్పందించి గ్రామ వాలంటీర్ పోస్ట్ ను భర్తీ చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## కంటి అద్దాలు పంపిణీ చేసిన సర్పంచ్



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టా త్మకంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల లో ఈ గ్రామసభలో సురక్ష కార్యక్రమాలు నిర్వ హించారు. అందులో భాగంగానే దొన్నికోట గ్రామంలో సురక్ష కార్యక్రమంలో నిర్వ హించిన కంటి వైద్య శిబిరంలో 106 మందికి కంటి అద్దాలను పంపించడం జరిగింది. ఆరోగ్యశ్రీ కార్డులను 1182 కార్డు లును పంపిణీ చేసిన ట్లు సర్పంచ్ రాగినేని సరస్వతి, పంచాయతీ కార్యదర్శు లు రామ్మో హన్, మధుసూదన్, గ్రామ వైఎస్ఆర్సిపి నాయ కులు నాగరాజు నాయుడు, సచివా లయ ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె

నల్లమాడ ,మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరి ష్కారం పట్ల ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేద ని సమస్యలు పరిష్క రించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు విరమించే ప్రసక్తే లేదని అంగ న్వాడి యూనియన్ నాయకురాలు మేరి, సుజాత ,పద్మావతి పేర్కొన్నారు. మంగ ళవారం బీసీ హాస్టల్ వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం బైఠాయించి తమ నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచింపజేసి తమ డిమాండ్లను పరిష్క రించాలని కోరారు. ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అన్ని గ్రామాల అంగన్వాడి కార్యక ర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.



# పెంచిన పింఛన్లను అందజేసిన ఎమ్మెల్యే..

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం నందు పెంచిన వైయ స్సార్ ఫంక్షన్ కాను కను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ, తాతల, వికలాంగ, వితంతువుల కు తోడు గా ఉండేందుకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 లకు పెంచుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పెన్షన్లను అందజేయడం జరుగు తున్నదన్నారు. రూ. 2250 రూపాయలతో ప్రారంభించిన పెంక్షన్ ప్రతి ఏడాది రూ. 250 రూపాయలు పెంచు తూ ఈనాడు రూ. 3000 రూపాయలకు పెంచడం జరిగిం దన్నారు. ప్రతినెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలం టీర్ ఇంటి వద్దకే వచ్చి ఠంచన్ గా పెన్షన్ అందజేస్తున్నారని, ఈ వెసులుబాటు గతంలో ఎన్నడూ లేదని దేశ వ్యాప్తంగా కూడా ఎక్కడా లేదన్నారు. ఈ పెన్షన్ తో ఎంతోమంది పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుం దన్నారు. పెన్షన్ దారులు వారి అవస రాలను ఇతరుల మీద ఆధారపడకుండా తీర్చుకోగలుగుతున్నారన్నారు.




గతంలో పెన్షన్ కోసం రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని అది కూడా గ్రామంలో ఐదు మందితో పదిమందికో తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలు నిర్ణయించిన వారికే వచ్చేవని నేడు ఆ పరిస్థితికి పూర్తిగా స్వస్తి చెబుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా ఎటువంటి వివక్షత లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా పెన్షన్ ను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ విధమైనటువంటి వెసులు బాటు కల్పించిన ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరి తరుపున ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నజీమున్నీసా, కమిషనర్ శ్రీహరి బాబు, నాయకులు ప్రణీత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు కాసిం, కృపాకర్ రెడ్డి, రాంప్రసాద్, శంకర, నౌషాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసిన ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ నందు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ (జీఎం)ని మరియు ముఖ్య అధికారులను గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గుంతకల్లు నియోజవర్గానికి సంబంధించిన రైల్వే సమస్యలపై మాట్లాడుతూ ముఖ్యంగా కసాపురం రైల్వే బ్రిడ్జ్ రోడ్డు విస్తీర్ణ, ధర్మవరం గెట్ రోడ్డు అండర్ బ్రిడ్జ మరియు రోడ్డు



విస్తీర్ణ, గుంతకల్ కు సంబంధించిన అనేక రైళ్లు ఆగేవిధంగా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి తెలియజేశారు. సమస్యలన్నిటిని విన్న ఆయన(జీఎం) సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి తెలియజేశారు. అదేవిధంగా జీఎం అరుణ్ కుమార్ జైన్ తో పాటు, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె. రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ కె రామకృష్ణ ను కలవడం జరిగింది.

## తరచూ మోటార్ల వద్ద కేబుల్ వైర్లు చోరీ

అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో జరుగుతున్న వరుస కేబుల్ వైరు చోరీలతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులలోపు సుమారు 5 మందికి చెందిన బోర్లకు అమర్చిన కేబుల్ వైరులను దుండగులు దొంగిలించారు. మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో రైతు డిష్ కామరాజుకు చెందిన 20 మీటర్ల కేబుల్ వైరును, మాదిగ హనుమంతరాయప్పకు చెందిన 20 మీటర్ల కేబుల్ వైరు ను, కసి మల్లప్పకు చెందిన 20 మీటర్ల



కేబుల్ వైరును, ఇరిగేపల్లి పంచాయతీ వాటర్ వర్క్ కు అమర్చిన 20 మీటర్ల కేబుల్ వైరును, గేటప్పకు చెందిన 30 మీటర్ల కేబుల్ వైరును సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు . దీంతో పంటలు చేతికి వచ్చే సమయాన పంటలకు నీళ్లు అందించలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కేబుల్ చోరీలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టి చోరీలను అరికట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పత్రిక సంక్షేమ సంఘం నాయకులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :**
పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం నందు మంగళ వారం సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ పత్రిక సంక్షే మ సంఘం నాయ కులు ఆవిష్కరించారు. సందర్భంగా ఆంధ్రప్ర దేశ్ పత్రిక సంక్షేమ సంఘం ప్రధాన కార్య దర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ సూర్య దినపత్రిక కదిరి ప్రాంతంలో అనేక వార్తలను ప్రచురించి ప్రజల ఆదరణ పొందు తున్నట్లు కొనియా డారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడిన సూర్య పత్రిక లో వారి ప్రచురిస్తూ ప్రజల మన్నలను పొందు తోందని తెలియజే శారు. సూర్య పత్రిక యాజమాన్యంకు, కదిరి ఇంచార్జ్ ఫారుక్, నియోజకవర్గంలోని పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. గత 17 సంవత్సరాలుగా సూర్య దినపత్రిక అంచలంచెలుగా ఎదుగుతూ.. నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ సత్య సాయి జిల్లా అధ్యక్షు లు గుజ్జు రామాంజ నేయులు, గాండ్లపెంట మండలం ఎంపీపీ తాతం జగన్మోహన్, గాండ్లపెంట టిడిపి నాయకులు రమణ , అజ్జ శ్రీనివాసులు,కదిరి క్లాత్ మర్చంట్ తాళ్లపల్లి రాజా, అనం తపురం జిల్లా ఉపాధ్య క్షులు వీరన్నగట్టుపల్లి, గొడ్డువెలగల అంజి, సద్దపల్లి లక్ష్మణ్, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్న వారిలో ఉన్నారు. అలాగే తమకు ఈ అవకాశం కల్పించిన పత్రిక యాజమా న్యానికి, జిల్లా మేనేజర్లకి ఆంధ్రప్రదేశ్ పత్రిక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నిరుపేద ఇంటికే నాణ్యమైన వైద్య సేవలు

### – జడ్పీటిసి తిరుమల సేవే నాయక్

ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : వైద్య చికిత్సలు పేద లకు భారంగా మారిన ప్రస్తుత పరిస్థితులలో ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు నిరుపేద ఇంటి ముంగిటికే చేర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అని జడ్పీటిసి సేవే తిరుమల సేవా నాయ క్ పేర్కొన్నారు. మంగ మండల పరిధిలోని అడుగు బ్రాహ్మణపల్లి లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జడ్పీటిసి తిరుమల సేవే నాయక్ పాల్గొ న్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం వహించక వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యసాయం పొందా లని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్య మన్నారు. తద్వారా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు లభిస్తున్నా యని నిర్లక్ష్యం వహిం చక వీటిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపే దకు ఖరీదైన నాణ్య మైన వైద్య సేవలు అందించాలన్న ఆలోచ నతో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందించే సాయాన్ని 25 లక్షల వరకు ప్రభుత్వం పెంచడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మానికి గుండె వైద్య నిపుణులు, వ్యాధి నిపుణులు హాజరై పరీక్షలో నిర్వహిం చారు. మెరుగైన వైద్య సహాయం అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఉన్న వైద్యశాలలకు సిఫార సు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో కవిరాజ్, వైద్యు లు రాజేంద్ర, శ్వేత, నాగేంద్ర నాయక్, విజయ్ బాబు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సూర్య 2024 సంవ త్సరం క్యాలెండర్ ను మంగళవారం ఎస్ఐ రాజశేఖర్ ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఎస్సై రాజశే ఖర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక యాజమాన్యం గత 17 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పత్రికలో ప్రచురిస్తూ ప్రజల అభిమానాన్ని చురగొన్నట్లు కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కు మరింతగా పేపర్ చేరవైందని, రానున్న కాలంలో మరింతగా సూర్యాపత్రిక ప్రజల్లోకి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో సూర్య రిపోర్టర్ శివశంకర్, హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్, శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబందనలపై అవగాహన

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్: ఆత్మకూరు ఎస్సై జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు జాతీయ రహదారి 544 డి పై వాహన చోదకులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన చేశారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ వెళ్లరాదని, అతి వేగంతో డ్రైవ్ చేయరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనం నడపరాదని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగి పాటించాలని సూచించారు.



# ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ధర్నా

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ తహసీల్దార్ ఆఫీసు నందు ఇంటి స్థలాలకు సంబంధించిన లబ్ధిదారులు పెద్ద ఎత్తున తహసీల్దార్ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు గంగాధర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ తక్షణం ఇంటి పట్టాలు మంజూరు చేయవలెనని లేనియెడల గౌరవ హైకోర్టు తీర్పును తక్షణం అమలు చేయకపోతే కంటెంట్ ఆఫ్ కోర్టుకు వెళతామని అధికారులను హెచ్చరించడం జరిగింది. ఆ తరువాత గౌరవ హైకోర్టు ఉత్తర్వుల మేరకు రెండు నెలల లోపు దరఖాస్తు చేసుకున్న 190 మంది లబ్ధిదారులు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని గౌరవ హైకోర్టును అమలు జరపాలని ఆయన అధికారులను కోరారు రైతు సంఘం జిల్లా నాయకులు హరి మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారాయణ, వెంకట రాముడు, తిప్పన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉత్తప్ప, కిష్టప్ప, నరసింహులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 11గంటల నుండి రెండు గంటల వరకు తహశీల్దార్ ఆఫీస్ నందు ప్రజలు చొచ్చుకొని పోయి అక్కడే నినాదాలు చేస్తూ కూర్చొని ధర్నా చేయడం జరిగింది. ఒక గంట సమయములో కోనాపురం గ్రామ



నివాసి కొల్లం అనే మహిళ భోజనము నీరు లేకుండా మూర్ఛబడిపోగా 108 సిబ్బందికి ఫోన్ చేయగా తక్షణం వారు వచ్చి ఎమ్మార్వో ఆఫీసు నందు వైద్యం చేయడం జరిగింది. ఆ తరువాత మండల తహశీల్దార్ వచ్చి పేదలకు స్వచ్ఛమైన హామీ ఇచ్చే అంతవరకు ఇక్కడ నుండి వెళ్లే ప్రసక్తి లేదని పేద ప్రజలు భీష్మించుకొని కూర్చుంటే అందుకు తహశీల్దార్ వెంటనే సర్వే చేయించి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యవసాయ కార్మిక మహిళ నాయకురాలు జయంతి, మనీ, దివ్యభారతి, షబానా, పేద ప్రజలు పాల్గొన్నారు.

## యోగాసనా పోటీల కర పత్రాలు విడుదల

**- జిల్లా యోగ అసోసియేషన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనవరి 12వ తేదీన వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ( అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లా) యోగాసనా పోటీలు అనంతపురం పట్టణంలోని వివేకానంద పార్కు హరిహర దేవాలయం దగ్గర అశోక్ నగర్ ఉదయం 8 గంటల నుంచి పోటీలు



నిర్వహించడం జరుగుతుందని వివేకానంద యోగ కేంద్రం మరియు శ్రీ సత్య సాయి జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించడం జరుగుతున్నది. బాల బాలికల వయస్సు 9 సంవత్సరాల నుంచి, 18సంవత్సరాల వరకు, 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు కంపల్సరిగా పది యోగాసనాలు చేయగలరని నిర్వాహకులు అనంతపురం వివేకానంద యోగ కేంద్రం ఆర్గనైజర్ దివాకర్ సారు, శ్రీ సత్య సాయి జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి, ఆర్గనైజర్ నరసింహులు తెలిపారు. ఎంట్రీ ఫీజు 100 రూపాయలు. కావున యోగా సాధకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరడమైనది. ఈ కార్యక్రమానికి జాయింట్ సెక్రటరీ ఈశ్వరయ్య, ఆర్గనైజర్ నరసింహులు, కమిటీ సభ్యులు హాజరైయ్యారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 9396570362, 8074145733.

## తోలుబొమ్మలాట కళాకారుడికి కర్ణాటక అవార్డు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామ ములో నివసించు ఎస్. చిదంబర రావు కు డిసెంబర్ 30వ తేదీన కర్ణా టక రాష్ట్రం బెంగ ళూరులోని హెూసూరు సిటీలో ఏసియా ఇంట ర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ అకాడమీ చైర్మన్ ఫౌండర్ చేతుల మీదుగా ఉత్తమ కళాకార అవార్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిదంబరావు మాట్లాడుతూ పూర్వీకుల నుండి తోలుబొమ్మలాట తయారీ చేయుట, తోలుబొమ్మలాట ప్రదర్శన చిన్నతనం నుండి తాను నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. నా ప్రగతిని గుర్తించి కర్ణాటక రాష్ట్రము వారు అవార్డు ప్రధానం చేయడం నాకెంతో సంతోషాన్ని కలిగించిందని, నా వృత్తికి మరింత బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. తనకు మా నాన్న నారాయణప్ప తల్లి శాంతమ్మ లే గురువులని తెలిపారు. వారి యొక్క ఆశీస్సులతో తాను ఇంతవరకు 25 అవార్డులను పలు రాష్ట్రాల నుండి జిల్లాల నుండి పొందడం నా పూర్వజన్మ సుకృతం అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నిమ్మలకుంట గ్రామస్తులు, ధర్మవరం ప్రజలు, అధికారులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు చిదంబర రావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** శ్రీ సీతారామ సమేత అయోధ్యపూజిత అక్షింతలు భగత్ సింగ్ నగర్ కాలనీ నందు ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య అక్షింతల కార్యక్రమం అయ్యప్ప స్వామి గుడి నాగలకట్ట వద్ద ప్రారంభించి భగత్ సింగ్ నగర్ కాలనీ నందు ప్రతి ఇంటికి స్వామివారి అక్షింతలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రవచనాల ఉపవాసకులు జయదేవ్ స్వామి మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామ జన్మభూమి లో బాలరాముని దివ్యమైన భవ్యమైన రామ మందిరం నిర్మాణం కావడం చాలా సంతోషకమైన పరిణామం అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా 22వ తారీకు ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించి శ్రీరామచంద్రుని కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగరి లక్ష్మీనారాయణ రంగనాథ్ రెడ్డి, ఆంజనేయులు, రంగనాయకులు, కంబగిరి,సుబ్బ రాయుడు,శ్రీనాథ్ బాబు,కృష్ణ . విశ్వహిందూ పరిషత్ నాయకులు హనుమంత రెడ్డి రాజశేఖర్ రెడ్డి కుళ్లాయప్ప భూషణ్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు

# అంగన్వాడీ వర్కర్స్ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి

**- శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వెంకటేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 22 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ నిర్వహిస్తున్న న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అమలు పరచాలని శ్రీ సత్య సాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్. వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వారిపై కక్ష ధోరణి మానుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చర్చలకు తూతూ మంత్రంగా పిలవడం సరికాదని, వారి కష్టాలను గుర్తించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, పెద్దన్న అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు సరస్వతీ, చంద్రకళ, రఫీక్, బాలాజీ, చింతమ్మ, మాంచాలని దేవి, కృష్ణవేణి, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**ఉధృతమైన మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల నిరవదిక సమ్మె :** పట్టణంలోని మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు ఉధృతం అయింది. శిబిరం వద్దనే



వంటావార్పు చేసుకుంటూ సమ్మెను కొనసాగించారు. ప్రజా వ్యతిరేక విధానాల పట్ల వారు తీవ్రంగా ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్. వెంకటేష్ పాల్గొని, ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయూబుఖాన్, రఫీ, ప్రసాద్, దుర్గమ్మ, నర్సక్క, నారాయణస్వామి, అద్ర మహేష్, నాగరాజు, అనిల్, పరమేష్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓడిసిలో గ్రామసభ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం లో సర్పంచ్ గోవిందు అధ్యక్షతన గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఒడిసి గ్రామపంచాయతీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సర్పంచ్ గోవిందు అధికారులకు వివరిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయ కుడు సమీర్ ఖాన్‌కు డాక్టరేట్ ప్రదానం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన వైసీపీ ముస్లిం మైనారిటీ యువ నాయ కులు సమీర్ ఖాన్ కి హెస్సేన్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ పి హెచ్ డి ( డాక్టరేట్ )ప్రధానం చేసింది. జైపూర్ లోని స్టారడోమ్ రిసార్ట్ లో నిర్వహించిన సమా



వేశంలో పొలిటికల్, సోషియల్ వర్కర్ విభా గం నందు తనకి డాక్ట రేట్ హాఫ్ ఫిలాసఫీ( పీ హెచ్ డి) పొంది నట్లు సమీర్ ఖాన్ తెలిపారు. అయన మాట్లాడుతూ యువత అంత రాజకీ యాలలో మొదటి పాత్ర వహించి దేశానికి అభివృద్ధిలో ముందుకు తీసుకె ళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. దేశం లోని పేదరికన్ని అరి కట్టాలి అని మీడియా ముందు తెలియజే శారు. కదిరి పట్టణానికి చెందిన సమీర్ ఖాన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లో పీహెచ్డీ పట్టా అందు కోవడం పై పట్టణ వాసులు ముస్లిం మైనా ర్టీ లు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- అంగన్ వాడీల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి**

**మడకశిర మేజర్ న్యూస్** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అంగన్ వాడీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆరోపించారు. మంగళవారం ఆమె బస్సులో పెనుకొండ వైపు వెళ్తుతుండగా మార్గ మధ్యలో చీపులేటి గ్రామం వద్ద పట్టణ ఎస్ ఐ సాకే లోకేష్ బస్సును అటకాయించి శ్రీదేవికి అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొంటు నోటీసు ఇచ్చారు . అనంతరం స్టేషన్కు తరలించారు. తాను స్వంత పని మిత్తం పెనుకొండ వెళ్ళుతుండగా ఎందుకు అరస్టు చేసారంటు ఆమె పోలీసుల తీరును నిరశిస్తు మండి పడుతు స్టేషన్ బయట బైటాయించి నిరశన చేపట్టారు. ఇందుకు ఎస్ ఐ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళు తున్నట్టు సమాచారం మేర అదుపులోకి తీసుకున్నట్లు తెలపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కొద్ది పాటి వాగ్వి వాదం చోటుచేసుకుంది. శ్రీదేవి చేపట్టిన దీక్షకు అంగన్ వాడీలు సంఘీభావం తెలిపారు.



## జాబ్ క్యాలెండర్‌పై మాట తప్పి మడమ తిప్పిన సీఎం జగన్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి ఏడాది మొదట్లోనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించిన సీఎం జగన్ ఇప్పుడు మాట తప్పి మడమ తిప్పారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) నగర అధ్యక్షులు బండారు శంకర్ విమర్శించారు. మంగళవారం నగరంలో బండారు శంకర్ విద్యార్థులతో కలిసి నిరసన తెలిపి మాట్లాడుతూ అన్న వస్తున్నాడు మంచి రోజులు వస్తున్నాయని చెప్పమని చెప్పండి అని అని చెప్పి గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం ఉద్యోగ ప్రకటనలో భాగంగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అందులో భాగంగా 2లక్ష35 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. పైగా సచివాలయ ఉద్యోగాలు పోలీసు శాఖ ఉద్యోగాలు తప్ప ఏఇతర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి ప్రభుత్వము వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని ఏ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులలో తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ తీరు మారకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలు, నరేష్, ఓబులేసు, సాయిధరమ్ తేజ్, వేమన,కృష్ణ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డికి సిపిఐ నాయకుల పరామర్శ..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి మంగళవారం పరామర్శించారు. సందర్భంగా ఆయన రాజారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని తిరిగి కార్మికులకు అందుబాటులో రావాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్ప గుచ్చాలు అందజేసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి వీకే కృష్ణుడు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశులు, మురళి, సైపుల్ల,దాదు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని మున్సి పల్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేప ట్టిన సమ్మె మంగళ వారం 22వ రోజుకు చేరుకుంది. అంగ న్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖ రిని నిరసిస్తూ ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగు తున్న నిత్యావసర సరుకుల ధరలను పరిగణంలోకి తీసుకొని వేతనాలు పెంచాల న్నారు. పేద ప్రజల పిల్లల కోసం, గర్భవ తులు, బాలింతల కోసం పనిచేస్తున్న మా పట్ల ప్రభుత్వం కనికరం చూపకపోవడం చాలా బాధాకరమన్నారు. మా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదన్నారు. వీరికి మున్సిపల్ కార్మిక సంఘం మద్దతు తెలిపింది. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయ కులు మాబున్నీసా, ఎలిజిబెత్ రాణి, చంద్రకళ, లక్ష్మీదేవి, సుశీల, శారద. సుజాత, సీఐటీయూ నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మో హన్, ముస్తాక్, ఎస్ ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు బాలకృష్ణ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం తో 8వ రోజు చేరుకుంది. మంగళవారం మున్సి పల్ కార్మికులు అర్ధ నగ్నంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ గత ఎనిమిది రోజుల నుంచి మున్సి పల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ మున్సి పల్ కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వలే దన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంటా క్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనాలో తమ ప్రాణా లను సైతం ఫణంగా పెట్టి పనిచేసిన పారి శుద్ధ కార్మికులను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వం పైన ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా సమ్మె పట్ల వ్యతిరేకంగా మాట్లా డటం, పోటీ కార్మికులను పెట్టి పనిచే యిస్తామని చెప్పడం చాలా బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి మున్సిపల్ కార్మికుల పట్ల సానుకూలత చూపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ, జనార్ధన, చెన్న కృష్ణ, రాజు, నరసింహ మూర్తి, సూరి, సీఐటీయూ నాయకులు జగన్మోహన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్‌జిపల్లిలో జగనన్నఆరోగ్య సురక్షకు స్పందన కరువు

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆర్‌జి పల్లి గ్రామంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పంచాయతీలోని ప్రజలకు ముందుగా సమాచారం లేకపోవడంతో ఎంతో మంది రోగులు ఈ హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోలేక పోయారని గ్రామ ప్రజలు వాపోయారు. గ్రామంలోని ప్రజలు ఉదయాన్నే కూలీలకు వెళ్లడంతో మన గ్రామానికి డాక్టర్లు వస్తున్నారని తెలియకపోవడంతో మనము డాక్టర్లను కలవలేకపోయామని ఎంతోమంది రోగులు బాధపడ్డారు. తెలుసుకొని వచ్చిన రోగులను డాక్టర్ గాయత్రి పరీక్షించి ఉచితంగా వైద్య సేవలు అందించారు, ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా వైద్యాధికారి కుళ్లాయప్ప కాలనీలను పరిశీలించి మలేరియా వ్యాధి పైన ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కంటి వైద్య పరీక్షలు బిపి షుగర్ తదితర పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి



చంద్రశేఖర్, ఎంపీడీవో రవి ప్రసాద్, గ్రామ సర్పంచ్ సన్నమ్మ రంగప్ప గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలు మీద నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఒంటి కాలిపై నిలబడి ముఖ్యమంత్రి తమ గోడును పట్టించుకోవాలని విన్నవించారు. పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా పట్టణ సిఐటియు కార్యదర్శి మాట్లాడుతూ తమ డిమాండ్లు న్యాయమైనవేలని గతంలో ముఖ్యమంత్రి పాదయాత్ర చేసినప్పుడు కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, కనీస వేతనం 26,000, అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ పథకాలు కార్మికులకు వర్తింప చేయాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యను ప్రభుత్వము ప్రజా ప్రతినిధులు అధికారులు ఆలోచించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, డ్రైనేజీ కార్మికులు, నాయకులు నాగార్జున, గోవిందు, నరసింహులు, రామయ్య, పెద్దన్న, సరోజమ్మ, రామక్క వెంకటలక్ష్మి, అనిత, దొడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ వజ్రోత్స వాలను విజయవంతం చేయండి

**– ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి**

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఎస్టి యు 75 వసం తాల వజ్రోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను మంగళ వారం మండల వనరు ల కేంద్రం నందు మండల విద్యాశా ఖాధికారి గోపాల్ నాయక్ చేతుల మీదు గా ఆవిష్కరణ చేయ డం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్య క్షులు హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రో పాధ్యాయ సంఘం 1946 జూన్ 9న ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ, ఉద్యో గుల సమస్యలపై నిరంతరం పోరాడు తూ ఎన్నో సమస్యల్ని సాధించి పెట్టి ఉపా ధ్యాయ పక్షపాతి సంఘంగా ఉంటూ 75 వసంతాల వజోత్సవా లకు సిద్ధం కావడం ఆనందదాయకమన్నారు. 2024 జనవరి 12, 13 తేదీ లలో రెండు రోజుల పాటు కర్నూ లులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఎస్టీయూ వజ్రోత్సవాలు జరుగు తాయని, జిల్లా వ్యాప్త ముగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా వంతులు, ఎస్ టి యు నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యా రంగ సమస్య లు, జి.ఓ.117, తరగతుల విలీనం, సిపీయస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధ రణ, మొదలయిన వాటి పై వజ్రోత్సవాలలో చర్చ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు జవహర్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామం జులు, ప్రధానోపాధ్యాయురాలు శిరీష, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, రమణ నాయక్, మండల బాధ్యులు రామాంజ నేయులు, వీర మహేశ్వర ,ధనంజయ రెడ్డి, పర్వత రెడ్డి,చరణ్, రామ్మో హన్ లాలూ సాబ్, మురళి, షరీఫ్, షఫీ, రిజ్వానల్లా ఖాన్ వెంకటరమణ, సుదర్శన,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ నగర నూతన కమిటీని మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. ఓబులేసు సమక్షంలో ఎన్నుకున్నారు . ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ వ్యవహరించారు. నగర అధ్యక్షులుగా కె. శాంసన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.కాలీముల్లా ఖాన్, జిల్లా కౌన్సిలర్లుగా జి. ఎస్. భాగ్యరాజ్ ,పట్నం శ్రీనివాసులు,డి. గంగాధర్,వై. సాయప్ప,ఈ. లక్ష్మీనారాయణ, జె.అరుణ,పి. శ్రీనివాసులు,ఎం.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :
మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్తపల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 47వరోజు మంగళవారం ఓడిచెరువు ఎస్సి కాలనికి చెందిన లైన్ మెన్ శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలసి దాదాపుగా 236 మంది అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వ హించి అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి యేటా శాశ్వత అన్నదాతలు మాలధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించడం శుభపరి ణామమని, ఆలయం లో బిక్ష పెట్టేందుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుకు దాతలు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళాకారుల కాలనీలో ఉన్న రేమా చర్చిలో పాస్టర్ మనస్య పాస్టర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘములో ఉన్న పెద్దలు నరసింహులు ,వరపుత్ర ,పి ఝాన్సీ, కోమల్ జాయ్, అంకిత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరములో ప్రజలందరికీ దేవుడు ఆశీర్వాదం ఉండాలని ప్రార్థించారు. అనంతరం చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.



## బీజేపీ నూతన మండల కమిటీ ఎన్నిక

లేపాక్షి మేజర్ న్యూస్:-భారతీయ జనతా పార్టీ కి సంబంధించిన లేపాక్షి మండల కమిటీ నీ మండల అధ్యక్షులు ఎం నరసింహా మూర్తి అధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు జి ఎం శేకర్ స్వామి సుచనలు మేరకు మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.మండల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, సెక్రెటరీలు ,కార్యవర్గ సభ్యులు వివిధ మోర్చ కమిటీలు నియామకం చేయడం జరిగింది.మండల పరిధిలోని ప్రతీ గ్రామానికి వెళ్లి పార్టీ నీ బలోపేతం చేయడంలో మండల కమిటీ సహకారంతో పూర్తిగా పనిచేస్తాము అని తెలియజేశారు.

## కబడ్డీ విజయం సాధించాలి

### - వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పరిధిలో త్వరలో జరగను న్న కబడ్డీ పోటీలో విజయం సాధించా లని మహర్షి వాల్మీకి యూత్ కబడ్డీ టీమ్ కు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షు లు నాయకులు బండి క్రిష్టప్ప పిలుపుని చ్చారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో సీఐ బోయ శేఖర్, ఆ వాల్మీకి సేవా సమితి కోశాధికారి నాయకులు బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి రఘు, సభ్యులు సత్తి తదితరులతో కలిసి కబడ్డీ యూత్ టీమ్ కు యూనిఫామ్ టీ షర్టులు, బూట్లు పంపిణీ చేశారు. రూ.16000లు విలువచేసే టీ షర్టపై వాల్మీకి చిత్రం ముద్రించి ఆ బృందం కు అందించి గతంలో సాధించిన విజయాన్ని తిరిగి పునరావృతం చేయాలని క్రీడల్లో యువతకు పూర్తి నింపాలని ఆయన ఆ బృందం సభ్యులకు చెప్పారు. క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శరీర దారుఢ్యం బలపడి ఆరోగ్యవంతులుగా విరాజుల్లుతారని క్రీడల్లో నైపుణ్యతను పెంచుకోవాలని యువకులకు సూచించారు.

## పుట్టపర్తిలో దుర్వాసనను భరించలేకపోతున్న ప్రజలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమ్మె వల్ల ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో పలుచోట్ల చెత్త కుప్పలుగా పేరుకుపోగా వాటి నుంచి వచ్చే దుర్వాసనను ప్రజలు భరించలేకపోతున్నారు. గత వారం రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె చేపట్టారు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో చెత్త దిబ్బలు పెద్ద ఎత్తున నిల్వ అయ్యాయి. వాటి నుంచి వచ్చే దుర్వాసనను భక్తులు, పట్టణవాసులు భరించలేకపోతున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు మాట్లాడుతూ ఇంకా ఎన్ని రోజులు భరించాలో ఈ దుర్వాసన అంటూ మండిపడ్డారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఏది ఏమైనా ఈ బాధ భరించలేకపోతున్నామన్నారు.

## ఆలయ నిర్మాణానికి గడ్డం రాజగోపాల్ విరాళం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని గుంజేపల్లిలో నూత నంగా నిర్మిస్తున్న శ్రీ సల్లాపురమ్మ తల్లి దేవర గుడి నిర్మాణా నికి ధర్మవరం నియో జకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ మంగళవారం రూ. 10వేలు విరాళం అంద జేశారు. వేముల క్రాస్ లోని గడ్డం రాజు గోపాల్ స్వగృహానికి విచ్చేసిన గుంజేపల్లి గ్రామ పెద్దలు దేవాల య నిర్మాణానికి సహా యం చేయాలని కోరగా స్పందించిన రాజగో పాల్ విరాళం అందిం చారన్నారు. అనంత రం ఆయనకు ధన్యవా దాలు తెలియజేశారు. అందించారు.

## ఒకరి అరెస్టు.. 480 కర్నాటక టెట్రా ప్యాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు డి.హీరేహాళ్ ఎస్సై రంగడు యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు కర్నాటక మద్యంపై దాడులు నిర్వహించారు. డి.హీరేహాళ్ మండలం సోమలాపురం వద్ద ఒకర్ని అరెస్టు చేసి 480 కర్నాటక టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

# తాడిపత్రిలో చెలరేగిపోతున్న వడ్డీ వ్యాపారులు.!

### - శవాన్ని సైతం వదలని వ్యాపారులు - రూ.5 వేల బాకీ కోసం పిడిబాకుతో పోట్లు..

### - చర్చనీయాంశంగా మారిన వడ్డీ వ్యాపారుల వ్యవహార శైలి..



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో కొందరు వడ్డీ వ్యాపారస్తుల వ్యవహార శైలి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల క్రితం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఐదువేల డబ్బుల కోసం పిడిబాకు తో పొడిచిన సంఘటన కూడా వెలుగులోకి రావడం బాకీ కోసం స్మశానంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్న వ్యక్తిని డబ్బు కట్టే వరకు కదలని నిచ్చేది లేదని డిమాండ్ చేశారు. విషయం పోలీసుల వరకు చేరడంతో పోలీసు వడ్డీ వ్యాపారాలను పిలిచి కర్మ కాండలు పూర్తయ్యాక భాకి విషయం మాట్లాడుకోండి అని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇది ఇలా ఉండగా వారం రోజుల క్రితమే అధిక వడ్డీ కోసం రూరల్ పరిధిలోని చౌక ధాన్యపు దుకాణం గోదాం వద్ద గొడవపడ్డవారు కూడా భగత్ సింగ్ నగర్ కు చెందిన వారే కావడం గమనార్హం. గత శుక్రవారం మార్కెట్ యార్డ్ లో హోటల్ నిర్వాహకుడైన శివారెడ్డి అనే వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ఈయన మృతి వెనుక కూడా వడ్డీ వ్యాపారుల వత్తిడి కొద్ది మేరకు ఉన్నట్లు వినికిడి. శివారెడ్డి వద్ద ఉన్న బంగారాన్ని తక్కువ ధరకే కుదువకు పెట్టుకొని వేధించినట్లు కూడా చర్చ జరుగుతోంది . ఇక శివారెడ్డి అంత్యక్రియల నిమిత్తం తాడిపత్రికి వచ్చిన సోదరుడిని సైతం వడ్డీ వ్యాపారులు వదల్లేదు. బాకీ డబ్బులు చెల్లించేంతవరకు అంత్యక్రియలు జరగనివ్వమని వడ్డీ వ్యాపారులు స్మశానం వరకు వెళ్లడం చర్చనీయ అంశంగా మారింది. పోలీసులు చోరవ చూపడంతో వివాదం సద్దుమనగడం గమనార్హం. భగత్ సింగ్ నగర్, నందలపాడు సిపిఐ కాలనీ ఇలా కొన్ని ప్రాంతాల్లో హమాలీలు ఇతర శ్రమజీవులు పట్ల వడ్డీ వ్యాపారుల వేధింపులు అధికంగా ఉన్నప్పటికీ వడ్డీ వ్యాపారుల బంధువులు అన్ని పార్టీలలో పలు ప్రజా సంఘాల్లో ఉండడంతో ఎవరు ఫిర్యాదు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం చాగలేరు పంచాయతీ నందు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం చాగలేరు స్కూల్ ప్రాంగణంలో ఎంపీడీవో నరేష్ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ జయలలిత జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, జడ్పీటీసీ అనూష, సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్ బలిజపల్లి రాజారెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, మాజీ కన్వీనర్ సీనియర్ నాయకులు ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, పుట్టపర్తి శంకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి (సర్పంచ్ జయలలిత భర్త)వైస్ ఎంపీపీ బయప్ప, బాబు ప్రసాద్ (వైస్ ఎంపీపీ అంజలీదేవి భర్త), ఎంపీటీసీ లు నాగరాజు స్వామి, కొండప్ప, షఫీ, మాజీ సింగిల్ విండో టేకులోడు జబీవుల్లా, వార్డ్ మెంబర్ స్టోర్ డీలర్ చౌడప్ప, బీసీ సెల్ రమేష్, నర్సారెడ్డి, గుమ్మాలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహారెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, గోవింద, మీసాల కిష్టప్ప, వెంటరాముడు, శివ, నబీరసూల్, కృష్ణారెడ్డి, మండలాధికారులు రీ సర్వే డీటీ యూనోస్, వైద్యాధికారులు, వీఆర్వో సోమూ నాయక్, ఎంపీడీవో నరేష్ కృష్ణ, సెక్రటరీ రామ్లా నాయక్, సచివాలయ అధికారులు, పంచాయతీ ప్రజలు మరియు దితరులు పాల్గొన్నారు.

## ఇస్తిమా ప్రార్థనలు ప్రారంభం

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఇస్తిమా ప్రార్థనలు మంగళ వారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ప్రార్థనలు బుధవారం కూడా కొనసాగుతున్నట్లు ముస్లిం మత పెద్దలు వివరించారు. ఈ ప్రార్థనలో పాల్గొనేం దుకు కదిరి ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాదిమందిగా తరలివచ్చి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులకు భోజన కల్పించడం జరుగుతుంది. వేలాది మంది ముస్లిం సోదరులు ఒకచోట ప్రార్థనలు చేయడం వల్ల ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు బాగా పండుతాయని, ప్రజలంతా సుఖసం తోషాలతో ఉంటారని, ఆ అల్లా దీవెనలు ప్రజలపై ఉంటాయని ముస్లిం ల విశ్వాసం. బుధవారం సైతం వేలాది మంది ముస్లిం లు ఈ ప్రార్థన లో పాల్గొన్నట్లు మండల కేంద్రా నికి చెందిన ము స్లిం మత పెద్ద లు తెలియ జేశారు.



## ఐసా కదిరి నియోజ వర్గ నూతన కమిటీ ఎన్నిక





కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో నిర్వ హించిన ఆల్ ఇండి యా స్టూడెంట్స్ అసోసియేషన్ నియో జవర్గ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థి సమస్యల గురించి వాటి పరిష్కారం దిశగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ దేవ్, పృద్వి మాట్లా డుతూ కదిరి నియో జకవర్గం లోని విద్యార్థి సమస్యలపై పోరాటం చేయాలని విద్యా ర్థులకు ఎక్కడైనా కానీ సమస్య ఉంది అంటే మన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసి యేషన్ చేసిన అక్కడ ఉండి విద్యార్థుల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యల పైన రాజీలేని పోరాటం నిర్వహిస్తామన్నారు. నాపై నమ్మకం ఉంచి మమ్మల్ని అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు నరసింహ, జిల్లా కమిటీకి విప్లవ వంద నాలు తెలియజే స్తున్నాను. అలాగే సహాయ కార్యదర్శిగా సింహాద్రి, బన్నీ ,సాయి కుమార్ ఉపాధ్య క్షులుగా యశ్వంత్ బాలాజీ,అనిల్ ,కార్తిక్ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఏదీ? - సీఐటీయూ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు తెలంగాణ కన్న అధికంగా వేతనం ఇస్తామని జగన్ మోహన్ రెడ్డి చెప్పిన మాట ఏమైందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యాక్షులు జి.ఓబుల్ అన్నారు. ఈ మేరకు చిలమత్తూరు మండలం కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరుకు సీఐటీయు ఆద్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. అనంతరం దున్న పోతుకి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రామచంద్ర, చందు, అంగాన్ వాడీ వార్క్ ర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభా రాణి, రామ తోలసి, బ్రుందమ్మ, జయమ్మ, వనజ ఈశ్వరమ్మ, పుణ్యవతి పాల్గోన్నారు.

## ఎస్టియు తనకల్లు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల రాష్ట్ర ఉపా ధ్యాయ సంఘం నూతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా మారుతి కుమార్, మోహన్, అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్య క్షులుగా రవికుమార్, జాఫర్ అలీ రామాం జనేయులు, సహా ధ్యక్షులుగా నాగరాజు వెంకటేశ్వర్లు, రవికు మార్ మండల ప్రధాన కార్యదర్శిగా జగదీష్, ఆర్థిక కార్యదర్శిగా శివకుమార్, మహిళా కన్వీనర్లుగా పద్మశ్రీ, నీరజ మహబూబ్బి, మం జూష ఉర్దూ కార్యదర్శిగా షరీఫ్, ఫై రోజా, అదనపు కార్యదర్శులుగా చంద్రశేఖర్ పురుషో త్తమ రెడ్డి, సిపిఎస్ కార్యదర్శిగా సురేష్ నాయక్ మీడియా కన్వీనర్ గా కంచుకో ముల రామ్మోహన్ లను ఎంపిక చేసినట్లు జిల్లా కౌన్సిలర్లు లక్ష్మీప్రసాద్, వెంకటే శ్వర్లు తెలిపారు.

## నేడు పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : నేడు ప్రభుత్వం పెంచిన 3000 రూపాయల పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. మంగళవారం వైసీపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ బుధవారం స్థానిక సత్యం సర్కిల్లో మునిసిపల్ పరిధిలోని పెన్షన్లను లబ్ధిదారులకు శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పంపిణీ చేస్తారన్నారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు పుట్టపర్తి రూరల్ పరిధిలోని పెన్షన్ దారులకు వైసిపి కార్యాలయం ముందు పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## 7న అనంతలో రెడ్ల ఆత్మీయ సభ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 7న పెద్ద ఎత్తున రెడ్ల ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భయపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్



లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్ల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, రెడ్లు ఐక్యత కోసం రాజకీయ పార్టీలకు, వర్గాలకు అతీతంగా సమ్మేళనం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతి రెడ్డి కులస్తుడు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 7న ఆత్మీయ సమ్మేళ నం సభ ప్రారంభానికి ముందు నగరంలోని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెడ్డి సంఘం జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా అశోక్ నగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని వడ్డే దేదీప్య సాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పుల్లారెడ్డి, ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థి వడ్డే దేదీప్య సాయి మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు నుంచి 15 తారీకు వరకు



రాజస్థాన్లోని జోద్పూర్ జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలిపారు. జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మా పాఠశాలకు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని చూసించారు. విద్యార్థి డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్యకర్తల డిమాండ్ల సాధనలో భాగంగా బుధవారం కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా ఓడి సి మండల సిఐటియు నాయకులు అధ్యక్షు లు కుల్లాయప్ప, కార్యదర్శి శ్రీరాము లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా సిఐటియు నాయకులు



పోరాటాల శ్రీరాములు, కుల్లాయ ప్పలు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమా లను ఆపలేరని హక్కు ల సాధన కోసం ఉద్య మాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. రేపు కలెక్టరే ట్ల ముట్టడిలో అంగ న్వాడీ కార్యకర్తలు దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

## 75 సంవత్సరాల వజ్రోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ ఆఫీస్ వద్ద రాష్ట్ర ఉపాధ్యా య సంఘం నూతన డైరీ, క్యాలెండర్, 75 సంవత్సరాల వజ్రోత్స వ వేడుకల పోస్టర్ లను మండల విద్యా శాఖ అధికారుల లలితమ్మ, కళ్యాణి, ఎస్టియు నాయకులు, కార్యకర్తలు మండల ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి లలితమ్మ మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం స్వాతంత్రం రాక మునుపే ఏర్పడి జాయింట్ స్టాఫ్ కౌన్సి ల్లో సభ్యత్వం గల మొదటి సంఘం గాను ఉపాధ్యాయ సేవలో 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలు నిర్వహించు కోవడం హర్షణీయమన్నారు. మండల ఎస్టియు నాయకులు మాట్లా డుతూ 75 సంవత్స రాలు ఉపాధ్యాయ సేవలో ఉంటూ జనవరి 12, 13 తేదీల లో కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వజ్రోత్సవ వేడుకలకు ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై జయ ప్రదం చేయాలని



తెలిపారు. కార్య క్రమంలో మండల ఎస్టీయు నాయకులు వెంకటేశ్వర్లు మోహన్, లక్ష్మీనారాయణ మారుతి కుమార్, లక్ష్మీప్రసాద్ శ్రీనివా సులు, రవికుమార్, రామ్మోహన్, జగదీష్, పద్మశ్రీ మెహబూబీ, నీరజ, ఎన్ వి ఎన్ ప్రసాద్, నాగరాజు, రామాంజనేయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం సాధనలో బీసీల ఐక్యత అవసరం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : బీసీలకు రాజ్యాధికారం కోసం రాజకీయంగా ఎదగడానికి ఐక్యత అవసరమని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సాయి ఆరామంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొట్టాల శ్రీరాములు, గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో బీసీల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజకీయంగా బీసీలు ఎదగడానికి రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాలు తిరిగి కమిటీలు వేసి ఈ నెలలోనే భారీగా బహిరంగ సభ ఏర్పాటు చేసి బీసీల సత్తా ఏమిటో తెలుపుతామన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలకు తగిన సీట్లు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. బీసీలలో ఎన్నో కులాలు ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ముందుకు వస్తే రాజ్యాధికారం సాధ్యమే అన్నారు. బీసీలుగా రాజకీయ చైతన్యం కోసం నాయకులందరూ కృషిచేసి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి పలువురు బీసీ



నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గఫూర్ ఖాన్, బీసీ నాయకులు డాక్టర్ తిరుపతేంద్ర, జిల్లా కార్మికులు కేసాని ఆదినారాయణ, పవన్ కళ్యాణ్, శివప్ప, తలమర్ల కమ్మన్న, మలక వేముల క్రాస్ మంజునాథ్, రమణ, జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు